
# భారత శక్తి ®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal


సంపుటి - 20 | సంచిక - 64 | హైదరాబాద్ | శుక్రవారం 22-08-2025 | పేజీలు : 12 | వెల : 1.00

11లో

నాగార్జునసాగర్ జలాశయానికి భారీగా వరద ప్రవాహం.. 26 గేట్లు ఎత్తి నీటి విడుదల


# హెచ్.ఎమ్.డి.ఎ.తో అభివృద్ధి శూన్యం..



## అవినీతి, అక్రమాలు రాజ్యమేలుతున్న దౌర్భాగ్యం..

హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఏర్పడిన హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ ఇప్పుడు విమర్శల తుపానులో చిక్కుకుంది. నగర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, మౌలిక వసతుల విస్తరణ వంటి బాధ్యతలు భుజాన వేసుకున్న ఈ సంస్థ, ప్రస్తుతం అవినీతి, అక్రమాల కేంద్రంగా మారిపోయిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదెంతమాత్రం క్షమార్హం కాదు.. ఒక ప్రత్యేక సంస్థను ప్రభుత్వం ఏర్పరచినప్పుడు.. ఆ సంస్థ భుజస్కందాలపైన అంతులేని బాధ్యత ఉంటుంది.. అలాంటి సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు ఎంతో ఉన్నతంగా పనిచేయాల్సి ఉంటుంది.. పాలించే ప్రభుత్వాలైనా, పాలింపబడుతున్న ప్రజలైనా ఇలాంటి సంస్థలను గొప్పగా ఊహించుకుంటారు.. గుడ్డిగా నమ్మేస్తూ ఉంటారు.. అలాంటి నమ్మకాలను వమ్ముచేస్తూ.. కొందరు అధికారులు అవినీతి బాట పట్టడంతో హెచ్.ఎం.డీ.ఏ. లాంటి సంస్థలు అధోగతి పాలవుతున్నాయి.. అవినీతికి ఆలవాలమై పోతున్నాయి.. ప్రభుత్వ, ప్రజల ఆస్తులను రక్షించాల్సిన వారే అడ్డదారిలో గడ్డి కరుస్తూ.. నీతి నియమాలను పక్కనబెడుతూ.. వ్యవస్థ అనే పదానికి మాయని మచ్చను తెచ్చిపెడుతున్నారు.. అవినీతి కూపంలో కూరుకుపోయిన హెచ్.ఎం.డీ.ఏ. సంస్థ వ్యవహారంపై " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " అందిస్తున్న వాస్తవ కథనం మీకోసం..

12లో





- అనుమతుల రూపంలో వసూళ్ల కేంద్రం ఏర్పాటు..
- అత్యంత దారుణంగా గ్రీన్ బెల్ట్ ల దోపిడీ..
- పారదర్శకత కరువైన టెండర్ల ప్రక్రియ..
- గాలికొదిలేసిన ప్రజల సమస్యలు..
- లంచాల మత్తులో జోగుతున్న అధికారగణం..

## నేటి భారతం...

- ఎక్కడ అందరూ ఒక్కటై..
- హద్దులు ఎరుగని ప్రేమతో..
- చెదరని స్వచ్ఛమైన మనసుతో..
- ఐక్యత నిండిన భావంతో..
- సమతామమతల విలువలతో..
- కులమతాలను కూలద్రోసి..
- ధనదాహాన్ని పారద్రోలి..
- ద్వేషాలను తరిమి కొట్టి..
- స్వార్థాలను పాతిపెట్టి..
- అసూయలను అంతంచేసి..
- పరుల కష్టానికి నీ స్నేహహస్తాన్ని అందించి..
- పనిలో దైవాన్ని నీవెంచి..
- పలువురికి మార్గాన్ని సూచించి..
- క్షమాగుణాన్ని అనుసరించి..
- భేదం లేని పంచ భూతాల్లా..
- స్వార్థంలేని సూర్య చంద్రుల్లా..
- వివక్షత లేని ప్రకృతిలా..
- విలువైన ఆశయాలతో నిత్యం పరవశిస్తారో..
- అక్కడ మానవత్వం వికసిస్తుంది..
- మంచితనం పరిమళిస్తుంది..
- మనిషి మనుగడ సాధ్యం అవుతుంది..

– బోయినపల్లి రమణా రావు, సీనియర్ జర్నలిస్ట్..

## మాదాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్.. రూ.400 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం



11లో

- మాదాపూర్‌లోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో భారీ కూల్చివేతలు
- రూ.400 కోట్ల విలువైన 16,000 చదరపు గజాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- కబ్జాకు గురైన రెండు పార్కులు, రోడ్లకు విముక్తి
- ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు ఆధారంగా హైడ్రా చర్యలు
- కబ్జాదారులపై పోలీస్ కేసులు నమోదు చేస్తామని వెల్లడి



## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు జెడ్ కేటగిరీ భద్రత

- ఈ రోజు ఉదయం సీఎం నివాసానికి చేరుకున్న సీఆర్పీఎఫ్ బలగాలు
- 24 గంటలూ రక్షణ కల్పించేందుకు అదనపు బలగాల మోహరింపు
- సీఎంపై దాడి ఘటనను సీరియస్ గా పరిగణించిన కేంద్రం

11లో



11లో

## పాక్‌లో జైషే కొత్త ఎత్తుగడ.. డిజిటల్ హవాలాతో ఉగ్ర నిధులు!

- ఈజీపైసా, సదాపే వాలెట్లతో ఉగ్ర నిధుల సమీకరణ
- ఎఫ్ఏటీఎఫ్ ఆంక్షలను తప్పించుకునేందుకే కొత్త మార్గం
- మసూద్ అజార్ కుటుంబం నియంత్రణలో వాలెట్లు
- 313 కొత్త శిబిరాల ఏర్పాటు లక్ష్యంగా ఆన్‌లైన్ చందాలు
- గల్ఫ్ దేశాల నుంచి భారీగా తరలివస్తున్న నిధులు

## కాళేశ్వరం కుంభకోణంలో కేసీఆరే ప్రధాన సూత్రధారి

- ఏ పార్టీలో అయినా వర్గపోరు సహజమేనన్న కొండా సురేఖ
- మోదీ వివక్ష వల్లే రాష్ట్రానికి యూరియా కరవు అని ఆరోపణ
- వరంగల్‌ను వరద రహిత నగరంగా తీర్చిదిద్దుతామని హామీ

11లో



## విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి నామినేషన్..

* విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి నామినేషన్..

11లో



## భారత్‌లో.. మరింత విస్తరించండి

* రష్యా కంపెనీలకు జైశంకర్ ఆహ్వానం



11లో

# పుతిన్ తరఫున ట్రంప్ వకాల్తా

%దండిగా కండబలం కలిగిన దుండగుడు ఒకడు దుర్బలుణ్ని పట్టుకుని కొడుతున్నాడు. ఒంట్లో సత్తువ మొత్తాన్ని కూడగట్టుకుని బాధితుడు పోరాడుతున్నాడు కానీ, తనవల్ల కావట్లేదు. తగువు తీరుస్తానంటూ వచ్చిన పెద్దమనిషి- 'ఎదురుతిరగడం మానేయ్... నోరు కుట్టేసుకుని చేతులు కట్టేసుకుని అతనికి కావాల్సింది ఇచ్చేయ్... ఇక ఏ గొడవా ఉండదు' అని ఆ బక్కజీవిపైనే గుడ్లురిమితే ఎలా ఉంటుంది? రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకంటూ అగ్రరాజ్యాధిపతి చేస్తున్న దౌత్యమూ ఇలాగే అఘోరిస్తోంది! తనే గనుక 2022లో అధికారంలో ఉండి ఉంటే కీవ్‌పై మాస్కో దండెత్తేదే కాదని డంబాలు పలికిన డొనాల్డ్ ట్రంప్- యుద్ధాన్ని ఒక్కరోజులో ఆపించేయగలనని అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో కనీసం 53సార్లు గొప్పలకు పోయారు. ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణ ఒప్పందానికి ఒప్పుకోకపోతే ఊరుకోనని పదవిలోకి వచ్చాక రష్యాపై పదేపదే కేకలేశారు. కానీ, అలస్కాలో పుతిన్‌తో మాటామంతీ జరపగానే ట్రంప్ స్వరం మారిపోయింది. కాల్పుల విరమణ అంశాన్ని పక్కకు నెట్టేసిన ఆయన- శాంతి కావాలంటే రష్యా గుప్పిట్లోని క్రిమియా గురించి ఉక్రెయిన్ ఇక మర్చిపోవాలని, నాటోలో చేరాలన్న ఆలోచననూ మనసులోంచి చెరిపేయాలని తీర్మానించారు. యుద్ధాన్ని మొదలుపెట్టిన రష్యాను వదిలేసి ఉక్రెయిన్ మెడపై షరతుల కత్తి పెడుతున్న ట్రంప్ వైఖరి గర్హనీయమైనది!

మాట తప్పడం, నోటికొచ్చిన అబద్ధాలు చెప్పడం, ఆధిపత్య బలప్రదర్శనకు వెంపర్లాడటం, సహజ న్యాయసూత్రాలను బేఖాతరు చేయడం ట్రంప్ సహజ గుణాలు. అయినప్పటికీ నిలువెల్లా గాయాలైన ఉక్రెయిన్‌కు ఆయన సాంత్వన కల్పిస్తారేమోనని, యుద్ధ విరమణ దిశగా పుతిన్‌కు నచ్చజెబుతారేమోనని ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసింది. కానీ, కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా రష్యా అధినేతతో భేటీని ముగించిన ట్రంప్... జెలెన్‌స్కీకి సుద్దులు చెప్పడమే విస్మయకరం. రష్యాతో శాంతి ఒప్పందానికి అంగీకరిస్తే ఉక్రెయిన్ భద్రతకు పూచీవహిస్తామన్న ట్రంప్ వాగ్దానమూ అస్పష్టమైనదే. నిజానికి ఆయన అమెరికా అధ్యక్ష పీఠాన్ని అధిరోహించిన తరవాతే ఉక్రెయిన్‌పై రష్యా దాడులు తీవ్రతరమయ్యాయి. బైడెన్ ఏలుబడిలోని చివరి అర్ధ సంవత్సరంలో మాస్కో కీవ్‌పై 11,614 సార్లు క్షిపణులూ బాంబులను ప్రయోగించింది. అమెరికా పగ్గాలు ట్రంప్ చేతుల్లోకి వచ్చిన తరవాత ఆర్నెల్లలో 27వేల సార్లకుపైగా అలాంటి జనహనన ఆయుధాలకు పనిచెప్పింది. మారణహోమాన్ని ఆపని పుతిన్ దురహంకార ధోరణికి తోడు ట్రంప్ నిలకడలేమితనం ఇప్పుడు ఐరోపా దేశాలనూ భయాందోళనలకు గురిచేస్తోంది!

రష్యా యుద్ధోన్మాదం ధాటికి నిరుడు డిసెంబరు నాటికి ఉక్రెయిన్ 17600 కోట్ల డాలర్ల నష్టపోయింది అక్కడ పాతిక లక్షల ఇళ్లు నేలమట్టమయ్యాయి. విద్య, విద్యుత్తు, వ్యవసాయం, వాణిజ్యం, రవాణా రంగాలు బాగా దెబ్బతిన్నాయి. ఆ దేశానికి తిరిగి ప్రాణం పోయాలంటే 52400 కోట్ల డాలర్లు అవసరమని ప్రపంచ బ్యాంక్, ఐరాస లెక్కగట్టాయి. దీనికితోడు 1.14 లక్షల చదరపు కిలోమీటర్లకుపైగా ఉక్రెయిన్ భూభాగంలో పుతిన్ సేనలు తిష్ఠవేశాయి. ఇవేమీ పట్టని ట్రంప్- ఉక్రెయిన్ భూగర్భంలోని అరుదైన లోహాలను తవ్వుకుపోవడానికి ఇటీవలే ఒప్పందం కుదుర్చుకున్నారు. తాము దురాక్రమించుకున్న ప్రాంతాలను తమకే విడిచిపెట్టాలని భీష్మిస్తున్న పుతిన్ తరఫున ఆయన వకాల్తా పుచ్చుకోవడమైతే మరీ అన్యాయం! సార్వభౌమాధికారాన్ని పణంగా పెట్టమని ఉక్రెయిన్‌పై ఒత్తిడి తేవడం పూర్తిగా అవాంఛనీయం. దాంతో సాధించదలచిన శాంతి శాశ్వతం కాబోదన్నది వాస్తవం!

# అదిలాబాద్ లో కుండపోత

అదిలాబాద్, ఆగస్టు 21

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు జిల్లాలో జనజీవనం స్తంభించింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సాగునీటి జలాశయాలు నిండుకుండలా మారాయి. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దహేగాం, కౌటాల, బెజ్జూర్, తీర్యాని, ఆసిఫాబాద్, వాంకిడి మండలాల్లో భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. జిల్లాలోని దహేగాం మండలంలో లోతట్టు గ్రామాలు జలమయం కాగా, కల్వర్టుల పైనుంచి వరద పారుతోంది. ఈ ప్రవాహంతో దహేగాం నుంచి కాగజ్‌నగర్‌కు రాకపోకలు స్తంభించాయి. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి మండలం రాంనగర్ బ్రిడ్జి వరద ఉధృతికి పంట పొలాలు నీట మునిగి చిన్న తిమ్మాపూర్ ప్రాంతంలో పెద్ద ఎత్తున నష్టం జరిగింది. ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండలం తర్ణం వాగు ఉప్పొంగడంతో ఆదిలాబాద్ మీదుగా మహారాష్ట్ర చంద్రపూర్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు వానాకాలం సీజన్ పంటలకు మొత్తంగా ఊపిరి పోశాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైది. నిర్మల్ జిల్లాలోని కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు జలాశయంలోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. 25వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో చేరడంతో 2 గేట్లు ఎత్తారు. ప్రాజెక్టు దిగువన 15 వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలకు కుమ్రం భీం ప్రాజెక్టుకు భారీ వరదనీరు చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 243 అడుగులు కాగా, 5 గేట్లను ఎత్తివేసి 237.65 అడుగుల నీటిమట్టం ఉండేలా చర్యలు తీసుకున్నారు అధికారులు. దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు అలర్ట్ చేశారు. భారీ వర్షాల కారణంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే సెలవు ప్రకటించారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్, ఇచ్చోడ, ఇంద్రవెల్లి, బోథ్, సిరికొండ పాఠశాలలకు జిల్లా ఇంచార్జి విద్యాధికారి కుష్బూ గుప్తా సెలవు ప్రకటించారు.

వరద ముంపు నుంచి గర్భిణీని కాపాడిన పోలీసులు

మంచిర్యాల జిల్లాలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని నర్సాపూర్ గ్రామంలో వరద తీవ్రంగా ఉండడంతో ఓ గర్భిణీనీ, ఆమె కుటుంబ సభ్యులు వాగు దాటించే ప్రయత్నాలు చేశారు. ఇబ్బందులు ఎదురుకావడంతో అక్కడి స్థానిక పోలీసులు తాడు సహాయంతో గర్భిణిని వాగు దాటించారు. తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్, పోలీసు సిబ్బంది కలిసి తాడు సహాయంతో వాగు దాటి వెళ్లి గర్భిణీని సురక్షితంగా అవతలి ఒడ్డుకు చేర్చారు. మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమస్యలో ఉన్నామని తెలిసిన వెంటనే పోలీసులు వచ్చి తమకు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని గర్భిణీ కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమకు సహాయం చేసిన పోలీసులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. విషయం తెలుసుకున్న ప్రజలు సోషల్ మీడియాలోను ఎస్సై కిరణ్ కుమార్, పోలీసులు చేసిన సహాయాన్నీ ప్రశంసిస్తున్నారు

==============

# దిందా రైతుల అరెస్టు రాజకీయ దుమారం

అదిలాబాద్, ఆగస్టు 21

పోడు భూముల వివాదం గురించి ముఖ్యమంత్రికి వివరించేందుకు హైదరాబాద్ వస్తున్న కుమ్రమ్ భీమ్ ఆసిఫాబాద్‌లోని దిందా రైతుల అరెస్టు రాజకీయ దుమారం రేపుతోంది. రైతుల అరెస్టును బీఆర్ఎస్ ఖండించింది. ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోలీసు వాహనాన్ని అడ్డుకున్నారు. జోక్యంచేసుకున్న పోలీసులు ఆయన్ని కూడా అరెస్టు చేశారు. ఈ అరెస్టులతో బీఆర్ఎస్ నాయకులు భగ్గుమంటున్నారు. శాంతియుతంగా చింతలమానేపల్లి మండలంలోని దిందా నుంచి పాదయాత్రగా వస్తున్న రైతులను అరెస్టు చేయడాన్ని తప్పుపట్టారు బీఆర్ఎస్‌నేతలు. 40 మంది రైతులను రేవంత్ రెడ్డి కలిస్తే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు. ఇలా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ రైతులను తరలిస్తున్న బస్‌ను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆయనకు బీఆర్ఎశ్ పార్టీ శ్రేణులు అండగా నిలబడ్డారు. కాగజ్నగర్ కోసిని గ్రామం ప్రాణహిత భవన్ వద్ద బస్సును అడ్డుకున్నారు.ఒక్కసారిగా ఆర్ఎస్‌ప్రవీణ్ కుమార్ అనుచరులతో వచ్చి బస్‌ను అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు దౌర్జన్యానికి దిగారని నేతలు ఆరోపిస్తున్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అంటున్నారు. అరెస్టులకు భయపడేది లేదని వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. అరెస్టుకు ముందు మాట్లాడిన ఆర్ఎస్ ప్రవీణకుమార్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పోడు భూములకు పట్టాలిచ్చి,అటవీ అధికారుల దౌర్జన్యాల నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ ముఖ్యమంత్రిని కలవడానికి వస్తుంటే ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. పోడు రైతులను అరెస్ట్ చేయడం పిరికిచర్య అని అభిప్రాయపడ్డారు. రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి మూడు బస్సుల్లో రైతులను తిరిగి ఆసిఫాబాద్ జిల్లాకు తరలించడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు. "రైతులు తమ బాధలు చెప్పుకోవడానికి వస్తే అరెస్ట్ చేయడమేంటి. ముఖ్యమంత్రి బాధలు వినాల్సింది పోయి, న్యాయం చేయకుండా అరెస్టు చేయడం దారుణం. రైతు డిక్లరేషన్ పేరు చెప్పి రైతులకు బేడీలు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది. లగచర్లలో,గద్వాలలో రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం నేడు దిందా రైతులను అరెస్ట్ చేసింది." అని మండిపడ్డారు. కేసిఆర్ పాలనలో రైతులు స్వర్ణయుగం చూసారని,రేవంత్ రెడ్డి వచ్చాక రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని ప్రవీణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పాలనలో 550 మంది రైతులు మరణించారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి మానవత్వం ఉన్న ముఖ్యమంత్రి అయితే రైతులను కలిసి మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపేవారన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో రైతుల గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ, రాజ్యాంగం పట్టుకొని జీవించే హక్కు ఆర్టికల్ 21 గురించి మాట్లాడుతున్నారని, కానీ తెలంగాణలో రైతులు తమ బాధలు చెప్పుకుందామంటే అరెస్ట్ చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు ఎలాంటి నిరసన,ధర్నాలు చేయలేదని శాంతియుతంగా సమస్యల కోసం పాదయాత్ర చేస్తే అరెస్ట్ చేయడం దారుణమన్నారు ప్రవీణ్. వారి ఓట్లతో గెలిచిన బిజెపి ఎమ్మెల్యే మాట్లాడడంలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి,కేంద్ర అటవీ శాఖ మంత్రికి ఈ విషయాన్ని ఎందుకు చేరవేయడం లేదని,ఎందుకు న్యాయం చేయడంలేదని నిలదీశారు. వెంటనే ప్రభుత్వం రైతులను విడుదల చేయాలని,వారికి పోడు భూములపై హక్కులు కల్పించి న్యాయం చేయాలన్నారు.

# కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలి

రాయచోటి,

ప్రతి విద్యార్థి కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకున్నప్పుడే ఉన్నతమైన ఉద్యోగాలు లభిస్తాయని ప్రముఖ కార్పొరేట్ ట్రైనర్ జావిద్ ఖాన్ సూచించారు గురువారంఅన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థుల కోసం కమ్యూనికేషన్ మరియు సాఫ్ట్ స్కిల్స్ అంశాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కార్పొరేట్ ట్రైనర్ జావిద్ ఖాన్ ప్రధాన రిసోర్స్ పర్సన్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జావిద్ ఖాన్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రధానమైన ప్రపంచంలో ప్రతి విద్యార్థి తన జీవిత లక్ష్యం స్పష్టంగా నిర్ణయించుకోవాలని సూచించారు. ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి అంకితభావం, కృషి, పట్టుదల, ధనాత్మక ఆలోచన, అలాగే ఒత్తిడిని జయించే నైపుణ్యం అవసరమని పేర్కొన్నారు. మంచి నడవడికతో, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందడుగు వేస్తే ఎవరైనా తమ కలలను సాకారం చేసుకోవచ్చని తెలిపారు. టైమ్ మేనేజ్మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్ ఉద్యోగ అన్వేషణలో కీలక పాత్ర పోషిస్తాయని, భావవ్యక్తీకరణ నైపుణ్యం ద్వారా విషయాన్ని ఎదురుగా ఉన్న వారికి సంక్షిప్తంగా, స్పష్టంగా వివరించగలగడం విజయానికి మార్గం చూపుతుందని చెప్పారు. ఆత్మన్యూనతా భావాన్ని తొలగించుకోవడం మరియు నిరంతర అభ్యాసం ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవడం అవసరమని సూచించారు. అదేవిధంగా, ఇంటర్వ్యూ స్కిల్స్, తరచుగా అడిగే ప్రశ్నలు, వాటి సమర్థవంతమైన సమాధానాలపై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థులకు మోటివేషన్, కమ్యూనికేషన్ స్కిల్, అంకగణిత మరియు రీజనింగ్ అంశాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామన్నారు. కళాశాల డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని పూర్తిగా ఉపయోగించుకొని ఉద్యోగ అవకాశాలను పెంపొందించుకోవాలని, ఉన్నత స్థానాలను అందుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, అంకితభావంతో చదువుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని, కళాశాలలో నిర్వహించే ప్రతి అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ద్వారా పరిచయం తాత్కాలికమే జర జాగ్రత్త

మైదుకూరుసోషల్ మీడియా ద్వారా పరిచయమయ్యే వ్యక్తుల పట్ల జర జాగ్రత్తగా ఉండాలని అలాంటి పరిచయాలు కేవలం తాత్కాలికమేనని మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే రమణ రెడ్డి పిలుపునిచ్చారు. మైదుకూరు పట్టణంలోని ఎస్వి డిగ్రీ కాలేజ్ నందు విద్యార్థినులతో సర్కిల్ ఇన్స్పెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ మొదటగా వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయోమోనని విద్యార్థినిలను అడిగి తెలుసుకొన్నారు. అలాగే సోషల్ మీడియా ద్వారా పరిచయమయ్యే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అలాంటి పరిచయాలు కేవలం తాత్కాలికం అని విద్యార్థినిలకు తెలపడం జరిగినది. అలాగే మీ పట్ల ఎవరైనా ఎప్పుడైనా ఎక్కడైనా అనుమానంగా గాని సభ్యకరంగా గాని ప్రవర్తిస్తున్నట్లు మీ కనిపిస్తే తక్షణమే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. అటువంటి వ్యక్తులు అనుమానాస్పదంగా మీకు ఎక్కడ కనిపించినా కూడా మాకు తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు. అటువంటి వారిపట్ల తీవ్రమైనటువంటి చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండే విధంగా తగు చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ కే రమణ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం తో పాటు పోలీసు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

======================================

# కృష్ణమ్మ పరవళ్లతో కళకళలాడుతున్న నాగార్జున సాగర్

హైదరాబాద్ ఆగష్టు 21

రాష్ట్ర వ్యాప్తంగా గత కొద్ది రోజులుగా భారీ వర్షాల కారణంగా ఓవైపు ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్నా.. మరోవైపు జలాశయాలు మాత్రం జలకళను సంతరించుకుంటున్నాయి. నాగార్జున సాగర్ కూడా నీటితో నిండిపోయింది. శ్రీశైలం జలాశయం నుంచి వచ్చిన నీటి ప్రవాహంతో నాగార్జున సాగర్‌కు భారీగా నీరు వచ్చి చేసింది. దీంతో సాగర్ కృష్ణమ్మ పరవళ్లతో కళకళలాడుతుంది. ఈ సీజన్‌లో సాగర్‌కు 4.10 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడం ఇదే తొలిసారి. దీంతో అధికారులు మొత్తం 26 గేట్లను దాదాపు 10 అడుగుల పైకి ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. ఇలా జరిగడం కూడా సాగర్ చరిత్రలో తొలిసారి కావడం విశేషం.గడిచిన మూడు రోజుల నుంచి వరద ప్రమాదం పెరుగుతుండటంతో నాగార్జున సాగర్ నీటిమట్టం అంతకంతకు పెరిగిపోతుంది. సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ఇప్పటికే 584.80 అడుగులుగా నమోదైంది. నీటి నిల్వ సామర్థ్యం 312,0450 టిఎంసిలు కాగా.. ప్రస్తుతం 274,8580 టిఎంసిలుగా ఉంది.

# వినాయక చవితి కి కళాత్మక విగ్రహాలు సిద్ధం

శ్రీకాళహస్తి లో వినాయక చవితి సందర్భంగా కళాకారుల కొంచెం నుండి చక్కటి రంగులను సింగారించుకున్న కళాత్మక వినాయకుని విగ్రహాలు వినాయక చవితి పండుగకు సిద్ధం అవుతున్నాయి. ఏడాదికి ఒకసారి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో సిద్ధం చేసే విగ్రహాలకు ఎనలేని గిరాకీ ఉన్నది. మట్టి విగ్రహాలు కన్నా ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో సిద్ధం చేసిన రంగు రంగుల వినాయక విగ్రహాలు అంటే శ్రీకాళహస్తి పట్టణ ప్రజలకు,అదేవిధంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఇష్టం. వినాయక చవితి అంటేనే వీధి వీధినా అందమైన ప్రధమ గణాధిపతి వినాయక విగ్రహాలను ప్రతిష్టించడానికి పేద, ధనిక భేదము లేకుండా పోటీ పడుతుంటారు. వినాయక చవితి పండుగకు రకరకాల సైజుల్లో వినాయక ప్రతిమలకు రంగులు అలంకరించి వినాయక విగ్రహాలను విక్రయించటం చాలా ఏళ్లుగా కొనసాగుతూ వస్తుంది. శ్రీకాళహస్తి పట్టణంలో ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలనీ జాతీయ రహదారి ప్రక్కన వినాయక విగ్రహాలు అందరిని ఆకట్టుకునేలా రాజస్థాన్ చెందిన కూలీలు సిద్ధం చేస్తున్నారు

# శివయ్య గోపురం వద్ద పాము హల్ చల్

శ్రీకాళహస్తి ఆగస్టు 21

నిత్యం రద్దీగా ఉండే శ్రీకాళహస్తీశ్వరాలయంలో శివయ్య గోపురం వద్ద జర్రిపోతు పాము హల్ చల్ తో భక్తులు భయాందోళనకు గురై య్యారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు ఆలయ అధికారులు సమాచారం అందించారు. వెంటనే సంఘట స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు పామును చాకచక్యంగా పట్టుకొని గొనె సంచిలో బందించారు. అనంతరం రామాపురం అడవుల్లో సురక్షితంగా పామును వదిలేశారు. దీంతో భక్తులు గండం నుండి తప్పించుకున్నామని ఊపిరి పీల్చుకున్నారు.

# కడమకుంట్ల గ్రామపంచాయతీ లోని సమస్యలను పరిష్కరించండి జిల్లా కలెక్టర్ కు సమస్యలను వివరించిన సర్పంచ్ మస్తాన్ బీ,గౌరవ సలహాదారుడు సుల్తాన్.

తుగ్గలి:

కర్నూలు జిల్లా,పత్తికొండ నియోజకవర్గం,తుగ్గలి మండలంలోని గల కడమకుంట్ల గ్రామ పంచాయతీలో గల ప్రధానమైన సమస్యలను పరిష్కరించాలని కర్నూల్ జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా కు కడమకుంట్ల గ్రామ సర్పంచ్ మస్తాన్ బీ, గ్రామ గౌరవ సలహాదారుడు సుల్తాన్ లు ప్రత్యేక సదస్సులో గురువారం రోజున వివరించారు. కర్నూలు నందు కలెక్టర్ నిర్వహించిన ప్రత్యేక సదస్సులో పాల్గొని వారు మాట్లాడుతూ కడమకుంట్ల నుండి రోడ్లపాడు రోడ్డు,లంకాయపల్లి నుండి కడమకుంట్ల కు రోడ్డు వెయ్యాలని వారు కలెక్టర్ కు తెలియజేశారు. అదేవిధంగా కడమకుంట్ల, లంకాయపల్లి,రోళ్ళపాడు తాండ,ఎల్లమ్మగుట్ట తాండ గ్రామాలలో స్మశానవాటికలు లేనందున వాటికి కావాల్సిన స్థలాలు ఏర్పాటు చేయాలని,హుసేనాపురం గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం వారు జిల్లా కలెక్టర్ కు శాలవాను కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త బొజ్జులు సాహెబ్,రోళ్ళపాడు వెంకటేశ్వర్లు,దుబ్బ రాజాసాహెబ్,చిట్టి, నసరుద్దీన్,సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన అలుపెరుగని సీపీఐ పోరాటం

కోరుట్ల,

:నిరంతరం బడుగు బలహీన వర్గాల పేదల సమస్యలపై నిరంతరం పోరాడేది భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని సిపిఐ జాతీయ నేత చాడ వెంకట్ రెడ్డి, కలవేని శంకర్ అన్నారు. గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా స్థాయి విస్తృత కార్యకర్తల సమావేశం కోరుట్ల డివిజన్ లోని సి. ప్రభాకర్ భవన్లో సుతారి రాములు అధ్యక్షతన జరిగింది.సిపిఐ జాతీయ నేత చాడ వెంకట్ రెడ్డి, కలవేని శంకర్మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జగిత్యాల జిల్లాలో జైత్రయాత్ర మాదిరిగా ఎర్రజెండాలతో ప్రదర్శనలు నిర్వహించాలని పార్టీ చరిత్రను ప్రజలకు పల్లె పల్లెకు వివరించాలని పిలుపునిచ్చారు.. ఈ నెల 20 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక చర్యల పైన, కార్మిక, ప్రజా, రైతు సమస్యల పైన చర్చలు జరుపుతామన్నారు. భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు ఈ మహాసభలో రూపొందిస్తామని తెలిపారు. వచ్చే నెల సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాలు అన్ని ప్రాంతాలలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. తదుపరి సిపిఐ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. నూతన జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, సహాయ కార్యదర్శిగా ఇరుగురాల భూమేశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా వెన్న సురేష్, సుతారి రాములు, ఎండి ముక్రం, ములుగురి హనుమంతు, కొక్కుల శాంత, ఎన్నం రాధా, వెన్న మహేష్, ఎత్తండి భూమయ్య, ఎండి ఉస్మాన్, అక్రమ్, పాషా సనిగారపు ప్రవీణ్, మహమ్మద్ మౌలానా, మల్లాపూర్ రాజన్న తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యదర్శులను శాలువలతో సన్మానించారు.

# 101అత్యంత ప్రమాదకరస్థితిలో సింగూరు డ్యామ్

## మొన్న జూరాల, నిన్న మంజీరా.. నేడు సింగూరు డ్యామ్‌కు మోగిన డేంజర్ బెల్స్

హైదరాబాద్ ఆగస్టు 21

సింగూరు డ్యామ్ అత్యంత ప్రమాదకరస్థితిలో ఉన్నదని, దీనిపై తక్షణం స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) హెచ్చరించిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. మొన్న జూరాల ప్రాజెక్టుకు ప్రమాదఘంటికలు.. నిన్న మంజీరా బ్యారేజీకి పొంచి ఉన్న ముప్పు.. నేడు సింగూరు డ్యామ్‌కు డేంజర్ బెల్స్ మోగాయని కేటీఆర్ పేర్కొన్నారు.ఇతర ప్రాజెక్టులకు రిపేర్లు వస్తే తప్పులేదనట్టు ఫోజులు కొట్టే కాంగ్రెస్, బీజేపీ నేతలు.. కాళేశ్వరంపై మాత్రం బురదజల్లడం.. వాళ్ల దిగజారుడుతనానికి నిదర్శనం అని మండిపడ్డారు. ప్రాజెక్టులు కట్టాక రిపేర్లు వస్తుంటాయనే విషయాన్ని మభ్యపెట్టి కేవలం మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పిల్లర్లను బూచిగా చూపించి కమిషన్ల పేరిట కక్షగట్టడం అత్యంత దుర్మార్గం అని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్టులోని 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు బలహీనంగా ఉన్న ఇతర గేట్ల రోప్ లను అలాగే గాలికొదిలేస్తే ప్రాజెక్టు నిలుస్తుందా ? హైదరాబాద్ జంటనగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారేజీకి ప్రమాదం పొంచి ఉందని స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ నిపుణుల బృందం చేసిన హెచ్చరికపై సోయిలేకపోతే మంజీరాకు మనుగడ ఉంటుందా ? ఇవాళ సింగూరు డ్యామ్‌కు కూడా డేంజర్ బెల్స్ మోగుతున్నాయని అదే ఔటూం హెచ్చరికను కూడా అలాగే పెడచెవిన పెట్టి ప్రాజెక్టు భవితవ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తారా ? అని కేటీఆర్ ప్రశ్నించారు.జూరాలకు, మంజీరాకు, సింగూరుకు ఒక న్యాయం.. మేడిగడ్డ బ్యారేజీకి మాత్రం మరో న్యాయం అంటే నాలుగు కోట్ల ప్రజలు ఊరుకోరు. అన్ని ప్రాజెక్టులకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేయాల్సిందే. ప్రజలు సాగు, తాగునీటి గోస తీర్చే ఏ ప్రాజెక్టునైనా కంటికి రెప్పలా కాపాడాల్సిందే..!! అని కేటీఆర్ పేర్కొన్నారు.

# గిరిజన విద్యార్థిని ఆర్ధరాత్రి గెంటేసిన తప్పతాగిన వార్డెన్

నారాయణపేట

తాగిన మత్తులో వార్డెన్ అర్ధరాత్రి గిరిజన విద్యార్థిని గురుకుల హాస్టల్ నుండి బయటకు గెంటేసిన వైనం వివాదస్పదం అయింది.

నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల కేంద్రంలోని బాయ్స్ హాస్టల్లో రాత్రి నిడుగుర్తి తండాకు చెందిన గిరిజన బాలుడిని వార్డెన్ జగదీశ్వర్ రెడ్డి బయటకు గెంటేసాడు. 20 రోజుల క్రితం అన్ని సర్టిఫికెట్స్ ఇచ్చి తల్లి బాలుడి పేరును హాస్టల్లో నమోదు చేసింది. వార్డెన్ జగదీశ్వర్ రెడ్డి తప్పతాగి రాత్రి 8 గంటలకు వచ్చి ఆ బాలుడిని హాస్టల్ నుండి గెంటేసాడు. అడ్డుకున్న తోటి విద్యార్థులను కూడా నోటికొచ్చిన బూతులు తిట్టినట్లు విద్యార్దులు ఆరోపించారు. వార్డెన్ ఆగడాలు భరించలేకపోతున్నామని, అతనిపై చర్యలు తీసుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేసారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

## రాష్ట్రంలోనే అత్యధికంగా పట్టణానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

జగిత్యాల, రాష్ట్రంలోనే జగిత్యాల పట్టణానికి అత్యధికంగా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం జగిత్యాలలో నిర్మించడం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వెల్లడించారు. జగిత్యాల పట్టణంలో 41, 42, 43 ,46 వార్డులలో 1 కోటి 30 లక్షలతో అభివృద్ధి పనులకు గురువారం నాడు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు చేయటం జరిగిందని వెల్లడించారు.150 కోట్లతో జగిత్యాల పట్టణంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. అభివృద్ధితో పాటు పచ్చదనం పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రజల సహకారంతోనే పట్టణం అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలని మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం 20 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగిందని, అధికారులు త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అభివృద్ది పనుల విషయంలో ఆటంకం కలిగించవద్దని, అని ప్రతిపక్షాలను కోరారు. 40 ఇండ్లు కట్టని నాయకులు ఇతర నియోజకవర్గం నుండి ఇక్కడికి వచ్చి 4500 ఇండ్ల మౌలిక వసతులు పై మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రజలు తమ ఇంటి చెత్తను మున్సిపల్ సిబ్బందికి ఇచ్చేముందు తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలన్నారు.తన ఇంటి నుండే తడి పొడి చెత్త సేకరణ ప్రారంభం కావాలని, చెత్త సేకరణ వేరు చేయకుంటే చెత్త తీసుకోవద్దు అని మున్సిపల్ కార్మికులను కోరారు. ఏదో ఒక సందర్భంలో మార్పు రావాలన్నారు. డంపింగ్ యార్డు లో ప్రహారీ కి 2 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, ఇప్పటి వరకే 5 కోట్ల నిధులు చెత్త శుద్ధికి మంజూరు చేయటం జరిగిందన్నారు. పచ్చదనం పరిశుభ్రత విషయంలో జగిత్యాల ఆదర్శంగా ఉండేలా చేయాల్సిన బాధ్యత అందరిదని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పట్టణం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.పట్టణ అభివృద్ధికి ప్రజలకు సేవలకుగాను ప్రతి వార్డుకు వార్డు అధికారులను ప్రభుత్వం నియమించిందన్నారు. వచ్చే ఎన్నికల కోసం కాదు వచ్చే తరం కోసం పనిచేయాలన్నారు. అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. 203 కోట్ల తో నూతన ఆసుపత్రి మంజూరు చేయటం జరిగిందని వివరించారు. ప్రజలందరూ మత సామరస్యాన్ని కాపాడాలని,ప్రతి ఒక్కరూ వారి మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించాలని,హింస అనేది అభివృద్ధికి ఆటంకం అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మన్సూర్, నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ఖాజిం అలీ, కో ఆప్షన్ హసిబొద్దిన్,మాజీ కౌన్సిలర్ లు కప్పల శ్రీకాంత్, ఫిర్దోస్ తరుణం, బాలే శంకర్, తోట మల్లికార్జున్, కూతురు పద్మ శేఖర్, కూతురు రాజేశ్, బోడ్ల జగదీశ్,డిష్ జగన్ పంబాల రాము, అహమ్మద్, అంగడి సాయి, ఏ ఓ శ్రీనివాస్ డి ఈ ఆనంద్,వరుణ్, ఏ ఈ శరన్ అనిల్, పెద్దింటి రాజు, దుమాల రాజ్ కుమార్,ఫిరోజ్,జావేద్, జమీల్, లింగారెడ్డి, గంగాధర్, వార్డు ఇంచార్జ్ అధికారులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర స్లూయిస్ ఏర్పాటు చేయాలి

## మండలాన్ని కరువు నుండి కాపాడాలి.... సిపిఎం

దేవనకొండ ఆగస్టు 21

గుండ్లకొండ దగ్గర హంద్రీనీవాకు స్లూయిస్ ఏర్పాటు చేసి కోటకొండ, మాచాపురం వరకు రైతాంగానికి సాగునీరు ఇవ్వాలని సిపిఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్ డిమాండ్ చేశారు... అపార్టీ జిల్లా నాయకుల బి. వీర శేఖర్ మండల కమిటీ సభ్యులు అశోక్, యూసుఫ్ భాషా,సూరి మహబూబ్ బాషాలతో సిపిఎం పార్టీ మండల కమిటీ బృందం పందర్ల పల్లె, గుండ్లకొండ, నల్లచలిమిల గ్రామాల దగ్గర హంద్రీనీవా ప్రధాన కాలువను పరిశీలించారు ...ఈ సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ గుండ్లకొండ దగ్గర నుంచి కోటకొండ చెరువు, మాచాపురం చెరువు వరకు కాలువ ద్వారా నీటిని తరలించడం వలన 12 గ్రామాల పరిధిలోని పదివేల ఎకరాలకు పైగా సాగునీరు అందించవచ్చని పది చెరువులకు నీటిని మళ్లించవచ్చని పేర్కొన్నారు గత వేసవిలో హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు సందర్భంగా పాణ్యం ,పత్తికొండ నియోజకవర్గం లలో స్లూయిజ్ ల ఏర్పాటు కొరకు ఆ నియోజకవర్గానికి సంబంధించిన ఎమ్మెల్యేల కృషి వలన దాదాపు 8 కి పైగా అయా ప్రాంతంలో స్లూయిజ్ లో ఏర్పాటు కొరకు అనుమతి ప్రభుత్వం నుండి తెచ్చుకున్నారని అయితే ఆలూరు నియోజకవర్గం లో ఒక్క స్లూయిజ్ కు కూడా అనుమతి ఇవ్వకపోవడం నియోజకవర్గ ప్రజానీకం పట్ల వివక్ష చూపడమేనని పేర్కొన్నారు, దాదాపు 15 సంవత్సరాలకు పైగా ఈ ప్రాంత ప్రజలు రాజకీయాలకు కతీతంగా వివిధ సందర్భాలలో వారు ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులకు కూడా విజ్ఞప్తి చేసుకున్నారని అయితే స్లూయిజ్ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కపెడుతున్నాయని విమర్శించారు,

# వైసీపీ నుంచి తెలుగుదేశంలోకి భారీగా చేరికలు

సి.బెళగల్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి వైఎస్ఆర్సిపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నట్టు ముడుమాల వైఎస్ఆర్సిపి నాయకులు, ఇండియన్ గ్యాస్ ప్రొప్రైటర్ జగదీష్ రెడ్డి అన్నారు. గురువారం సింగిల్ విండో డైరెక్టర్ ఆర్.పౌలు ఆధ్వర్యంలో బయల్దేరి కెడిసిసి బ్యాంకు చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు శాసనసభ్యులు దస్తగిరి సమక్షంలో దాదాపు 150 మంది వైయస్సార్సీపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరిని కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి వైఎస్ఆర్సిపి నాయకులు భారీ స్థాయిలో తెలుగుదేశం పార్టీలోకి చేరడం శుభ పరిణామమని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పార్టీలోని ప్రతి ఒక్కరు క్రమశిక్షణ కు అనుకూలంగా నడుచుకోవాలని, గ్రామాల అభివృద్ధి కి ప్రతి ఒక్కరు పాటుపడాలని, తెలుగుదేశం పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని తెలిపారు.కడప జిల్లాలోనేడు పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలో చిరస్మరణీయ విజయాన్ని తెలుగుదేశం పార్టీ అందుకుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు , సింగిల్ విండో డైరెక్టర్ ఆర్.పౌలు, జగదీశ్వర్ రెడ్డి,బజారి, ఎం.భాస్కర్, పోలకల్ అమర్నాథ్,ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ రాజు, భారీ సంఖ్యలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# అపోలో విద్యార్థులకు గ్లోబల్ అవకాశాలు

## కాకినాడ జెఎన్‌టీయూ మాజీ వీసీ డా. కె.వి.ఎస్.జీ. మురళీకృష్ణ

చిత్తూరు, ఆగస్టు 21

మురకంబట్టులోని ది అపోలో విశ్వవిద్యాలయంలో గురువారం జరిగిన 'అధ్యాయ్ 2025' కార్యక్రమంలో విద్యార్థులకు గ్లోబల్ అవకాశాలపై ప్రేరణాత్మక సెషన్ నిర్వహించారు. కాకినాడ జెఎన్‌టీయూకె మాజీ వైస్ ఛాన్సలర్ డా. కె.వి.ఎస్.జీ. మురళీ కృష్ణ ప్రధాన వక్తగా పాల్గొని, వ్యక్తిగత నైపుణ్యాల అభివృద్ధి, లక్ష్య నిర్ధారణ, స్వీయ అవగాహన, భావ నియంత్రణ తదితర అంశాలను వివరిస్తూ విద్యార్థులకు ఉత్సాహాన్ని నింపారు.



## రోడ్డు ప్రమాదాల నియంత్రణకై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు...

తుగ్గలి

రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నియంత్రణకై వాహనదారుల కొరకు పోలీస్ అధికారులు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.డిజిపి హరీష్ కుమార్ గుప్తా,కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్, జొన్నగిరి ఎస్సై ఎన్.సి మల్లికార్జున తో కలసి మంగళవారం రోజున జొన్నగిరి గ్రామం నందు వాహనదారులకు,గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహనను కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సిఐ పులి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ వాహనదారులు వాహనాన్ని అతివేగంగా నడపరాదని, అతివేగం వలన ప్రమాదాలు జరగవచ్చని ఆయన అవగాహన కల్పించారు.ద్విచక్ర వాహనదారులు వాహనాన్ని నడిపేటప్పుడు తప్పక హెల్మెట్ ను ధరించాలని ఆయన తెలియజేశారు.రాష్ట్రంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఆగస్టు నెలలో 4-10 వ తేది వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని,ఆగస్టు 11-17 వ తేదీ వరకు వాహనాలపై హై స్పీడ్ డ్రైవింగ్ నిర్వహించామని,ఆగస్టు 18-24 వరకు హెల్మెట్ పై ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. అదేవిధంగా ఆగస్టు 25-31 వరకు ఎక్కువగా ప్రమాదాలు గురయ్యే బ్లాక్ స్పాట్ ప్రాంతాలను గుర్తించేందుకు ప్రత్యేక ట్రైన్ నిర్వహిస్తున్నట్లు సీఐ పులి శేఖర్ గౌడ్ తెలియజేశారు.రాష్ట్ర వ్యాప్తంగా సీఐ,ఎస్.ఐ ల ఆధ్వర్యంలో పోలీసులు రహదారులపై స్పెషల్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నారని, చట్టాలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తానని ఆయన ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జొన్నగిరి ఎస్సై ఎన్.సీ మల్లికార్జున, జొన్నగిరి విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి, మిద్దె వెంకటేశ్వర్లు,టిడిపి నాయకులు బాలన్న,వాహనదారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలి.

### అంబేద్కర్ ను రాజ్యాంగాన్ని అవమానించింది కాంగ్రెస్సే... బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..

జగిత్యాల/పెగడపెల్లి,

రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర జరుగుతుందని దాన్ని అంబేద్కర్ వాదులు తిప్పికొట్టాలని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టి అంబేద్కర్ ని రాజ్యాంగాన్ని అవమానించిన కాంగ్రెస్ పార్టీ విధానాన్ని ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ చేసిన చేస్తున్న కుట్రలను బయటపెట్టాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ అంబేద్కర్ వాదులను కోరారు.సోమవారం పెగడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఒక వర్గం మెప్పుకోసం అత్యధిక సార్లు సవరించి అంబెద్కర్ ను రాజ్యాంగాన్ని అవమానించింది కాంగ్రెస్ పార్టీయేనని 1962లో భారత పార్లమెంటుకు జరిగిన ప్రత్యక్ష ఎన్నికల్లో అంబేద్కర్ పై నెహ్రూ ఇంట్లో పనిమనిషిని పోటీకి దింపి అంబెద్కర్ కి వ్యతిరేకంగా ప్రచారం చేసి ఎన్నికల్లో ఓడగొట్టి అడుగడుగునా అవమానించిన నీచమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో 370 ఆర్టికల్,35(ం),మైనారిటీ కమిషన్, వక్ఫ్ బోర్డు లాంటి అంశాలు లేవని అన్నారు. 1975లో భారత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించి ఎలాంటి క్యాబినెట్ ఆమోదం లేకుండానే సామ్యవాదం, లౌకికవాదం అనే పదాలను రాజ్యాంగ పీఠికలో బలవంతంగా చేర్పించి అంబేద్కర్ ని అవమానపరిచింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ మీద అంత ప్రేమ ఉంటే 1993లో కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ప్రకటించి ఎందుకు ప్రధానం చేయలేదని ప్రశ్నించారు. 2014లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాకనే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతరత్న ప్రధానం చేసి వారి చిత్రపటాన్ని పార్లమెంటు సెంట్రల్ హాల్లో ఆవిష్కరించి అంబేద్కర్ పుట్టిన, చదివిన, మరణించిన ఐదు ప్రదేశాలను పంచ తీర్థాలుగా అభివృద్ధి చేసి ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది అంబెద్కర్ కి అరుదైన గౌరవం ఇచ్చిన ఘనత మోడీ ప్రభుత్వానిదేనని అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన నవంబర్ 26 రోజును రాజ్యాంగ దినోత్సవంగా అధికారికంగా జరిపించి అంబేద్కర్ జయంతిని ఐక్యరాజ్యసమితి చేత ఆమోదింపజేసి ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా ప్రకటింపజేసిన ఘనత కూడా మోడీ ప్రభుత్వానిదేనని అన్నారు.అందుకని దేశంలోని మేధావులు విద్యావంతులు అంబేద్కర్ వాదులు ఈ విషయాలను గమనించి రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని కాంగ్రెస్ పార్టీ భారత రాజ్యాంగాన్ని నెత్తిన పెట్టుకొని చేస్తున్న దుష్ప్రచారాన్ని కుట్రలను అంబేద్కర్ వాదులు తిప్పికొట్టాలని అన్నారు..

## అప్పుడు ఆనకట్టలు కట్టలేదు...ఇప్పుడు నీళ్లు ఆపడం లేదు

మంథని

40ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు గోదావరినదిపై ఆనకట్టలు కట్టాలనే ఆలోచన చేయలేదని, ఈనాడు అధికారంలో ఉండి వృధాగా పోతున్న నీటిని ఆపాలని చూడటం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మంథని మండలం సిరిపురం సమీపంలోని పార్వతీ బ్యారేజీని గోదావరి విలాపం అనే పేరుతో స్థానిక నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ బారీ వర్షాలు పడి ఎగువనుంచి బారీగా వరదనీరు చేరి గోదావరినది నిండుగా ప్రవహిస్తోందని, నీళ్లు వృధాగా పోతుంటే గోదావరిననది కన్నీరు పెట్టుకుంటుందన్నారు. ఈనాడు లక్షల క్యూసెక్కుల నీళ్లు వృధాగా ఉప్పు నీళ్లలో కలిపేస్తున్నారని, తనను ఎవరికి ఉపయోగపడకుండా చేస్తున్నారని గోదావరిమాత గోస వెల్లబోసుకుంటుందన్నారు. ఆనాడు ప్రకృతికి విరుద్ధంగా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రివర్స్ పంపింగ్ చేసి నీటిని పైకి తీసుకువస్తే శాపం తగులుతుందని అనుకున్నా కానీ నేడు నీళ్లన్ని వృధాగా పోయి సముద్రంలో కలుస్తుంటే ఆనాడు కేసీఆర్ చేసిన ఆలోచన ఎంతో గొప్పదని గోదావరినది చెప్తోందన్నారు. నీళ్లు వృధా పోతున్నా ఆపాలనే ఆలోచన చేయకుండా ఇటు రైతులకు, ప్రజలకు ఉపయోగపడకుండా చేస్తున్నారని గోదావరినది మొరపెట్టుకుంటుందని, కళ్లున్న కాంగ్రెస్ నాయకులకు గోదావరినది గోస కన్పించడం లేదా అని ప్రశ్నించారు. ఆనాడు సాధ్యం కాదనుకున్న ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై, కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ విషం చిమ్ముతోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు ఆపితే ప్రాజెక్టు కట్టినోళ్లకు పేరు వస్తుందనే ఆలోచనతోనే ముఖ్యమంత్రి కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మేడిగడ్డ బరాజ్ దెబ్బతిందని చెప్తున్నారని, కానీ పార్వతీ బరాజ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకున్నా గేట్లు ఎత్తి నీళ్లను ఎందుకు వృధా చేస్తున్నారో జవాబు చెప్పాలన్నారు. ఒక ప్రాంతానికి పరిశ్రమనో ప్రాజెక్టు వస్తే దానిలో ఏదైనా సమస్య ఉంటే అక్కడి నాయకులు సరిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలే తప్ప దానిని పూర్తిగా పనికి రాకుండా చేయవద్దని హితవుపలికారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరిచి ఇప్పటికైనా వృధాగా పోతున్న గోదావరినీళ్లను ఆపి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. సిరిపురం బరాజ్‌లో నీటిని ఆపితే ఈప్రాంతంలో రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రౌండ్ వాటర్ పెరిగి వేసవి కాలంలోసైతం నీటి సమస్య తీరుతుందని ఆయన వివరించారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న మత్స్యకారులకు సైతం ఉపాధి మెరుగుపడుతుందని, ప్రభుత్వం ఈ ప్రాంత పాలకులు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు యెగోళపు శంకర్ గౌడ్,గుజ్జుల రాజిరెడ్డి, ఆరేపల్లి కుమార్,తగరం శంకర్ లాల్, మిర్యాల ప్రసాదరావు, కాయితి సమ్మయ్య, మాచిడి రాజు గౌడ్, కొండ రవీందర్, కనవేణ శ్రీనివాస్ యాదవ్, ఇర్ఫాన్, అసిఫ్ ఖాన్, పోలు కనుకరాజు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మానవతా సేవలు అత్యద్భుతం

రాయచోటి ,

)ప్రతి ఒక్కరిలో మానవతా విలువలు కలిగి ఉండాల ఉండాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రజలకు అందిస్తున్న సేవలు అద్భుతంగా ఉన్నాయని రాయచోటి అర్బన్ ఎస్ఐ విష్ణువర్ధన్ పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలో మానవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీని నిర్వహించారు.సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి.మానవతా శాంతి ర్యాలీలో పాల్గొని ర్యాలీని ప్రారంభించిన అర్బన్ ఎస్ఐ విష్ణువర్ధన్, డిప్యూటీ తహాసిల్దార్ వంశీ రెడ్డి, రిటైర్డ్ విద్యాశాఖ అధికారి రెడ్డన్న తెలిపారు.మానవతా సేవలు అత్యద్భుతమని,ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, ప్రతి ఒక్కరిలో మానవతా విలువలు కలిగి ఉండాలని కోరారు అర్బన్ ఎస్ఐ విష్ణువర్ధన్ డిప్యూటీ తహాసిల్దార్ వంశీ రెడ్డి రిటైర్డ్ విద్యాశాఖ అధికారి రెడ్డన్నలు. మానవత సంస్థ వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా రాయచోటిలో మానవతా సంస్థ చైర్మన్ అరమటి శివగంగ రెడ్డి అధ్యక్షులు అంకం జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్దా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు ఎస్ఐ విష్ణువర్ధన్.ఈ ర్యాలీలో మానవత కుటుంబ సభ్యులు, ప్రతిభ జూనియర్ కళాశాల యాజమాన్యం, ఆధ్యాపకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ ర్యాలీ తహసిల్దార్ కార్యాలయం,బస్టాండ్ కూడలి, కంసల్ వీధి, ఠాణా సర్కిల్ నేతాజీ కోడలి వరకు కొనసాగింది. నేతాజీ కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేసి మానవతా సంస్థ యొక్క ఉద్దేశాలు అమలు చేసే ఆశయాలు తదితర అంశాలు వివరిస్తూ ప్రతిజ్ఞ గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా ఆపదలలో ఉన్నవారికి మానవత సంస్థ వారు సహృదయంతో సేవలు అందించుచుండడం అభినందనియమన్నారు. శాంతి రథం,అంబులెన్స్, బాడీ ఫ్రెజర్ బాక్స్ ల తో పాటు విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించడం,విద్యలో రాణించేలా వారిని ప్రోత్సహించడం, పర్యావరణాన్ని పరీక్షించేలా మొక్కలు నాటడం, వాటిని పరిరక్షించేందుకు చర్యలు చేపట్టడం,ఉచిత వైద్యశిభిరాలు వంటి సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్నలను పొందుతున్న సేవా సంస్థ మానవతా సంస్థే అని పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఆగస్టు 15 నుండి 22 వరకు మానవ సంస్థ వారు రాష్ట్ర వ్యాప్తంగా శాంతి ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈరోజు రాయచోటి పట్టణంలో మానవత సంస్థ కుటుంబ సభ్యులు, అధ్యాపకులు విద్యార్థులచే పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి, ర్యాలీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి కృష్ణమోహన్, అర్బన్ సి ఐ వెంకటాచలపతి, ట్రాఫిక్ సి కులాయప్ప ఆధ్వర్యంలో ఎస్ఐలు జహీర్, విష్ణువర్ధన్ పోలీస్ సిబ్బందికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి, అధ్యక్షులు అంకం జయచంద్ర రెడ్డి లు.ఈ ర్యాలీలో మున్సిపల్. డీఈ విజయ్ కుమార్,గౌరవ సలహాదారులు వెంకటరమణ,మానవత ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చింతంరెడ్డి వెంకట్రామి రెడ్డి,ఉపాధ్యక్షులు మురళి మోహన్,మేకల శివా రెడ్డి, బీఏ నాగయ్య,రామచంద్ర రెడ్డి,మాజీ అధ్యక్షులు గాండ్లపెంట ఖాదర్ బాషా, బోజనపు శివరామకృష్ణ,హరినాథ్ రెడ్డి,నరసింహ రెడ్డి, బసిరెడ్డి,రత్నం,పోలంరెడ్డి విల్వపతి రెడ్డి తదితర మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆలస్యం చేస్తే తహసీల్దార్ లపై చర్యలు తప్పదు.

అల్లూరి జిల్లా పాడేరు ఆగస్టు 21

భూములు రీ సర్వే, ముటేష్ల ప్రక్రియలో జాప్యం చేస్తేరెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి 22 మండలాల తాహశీల్దారులు, సర్వే అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మ్యుటేషన్లు, ఆధార్ సంబంధిత సమస్యలు, అన్నదాత సుఖీభవ డేటా సమస్యలు, రీసర్వే పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ పరమైన సమస్యలను వారం రోజుల్లో పూర్తి చేయమని గత వారం చెప్పిన నేటికి పూర్తి చేయలేదని పనితీరు ఇలాగే ఉంటే తాహాశీల్దారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వి ఆర్ ఓ, విలేజ్ సర్వేయర్లు తాహాశీల్దారుల మాట వినక పోతే మెసేజ్ చేయండి వెంటనే సస్పెండ్ చేస్తామని చెప్పారు. రెవెన్యూ సిబ్బంది, సర్వే సిబ్బందితో రెగ్యులర్గా సమీక్షలు నిర్వహించాలని తాహాశీల్దారుకు సూచించారు. రీ సర్వే డేటా ఈనెలాఖరు నాటికి తాహాశీల్దారు లాగిన్ నుండి సబ్ కలెక్టర్ లాగిన్ కి పంపించాలని చెప్పారు. ఈనెల 31వ తేదీలోగా 108 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. హౌస్ సైట్ పట్టాలు రీ పెరిఫికేషన్ చేయాలన్నారు. ఎటపాక, కూనవరం, చింతూరు వి ఆర్ పురం మండలాల్లో హౌస్ సైట్ పట్టాలు వెరిఫికేషన్ సక్రమంగా చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేసారు. అన్నదాత సుఖీ భవ సమస్యలు పరిష్కారానికి అత్యంత ప్రాధన్యత ఇవ్వాలన్నారు. జలపాతాలకు పర్యాటకులను అనుమతించ వద్దన్నారు. కంట్రోల్ రూంలు సక్రమంగా పని చేయాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. చింతూరు డివిజన్ లో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసారని అన్నారు. అవరమైన చోట సహాయ పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, చింతూరు సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ సర్వే సహాయ సంచాలకులు దేవేంద్రుడు, 22 మండలాల తాహశీల్దారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## కిరితారా రిసార్ట్స్ ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తాం

తిరుపతి, ఆగస్టు, 21 :

కిరితారా రిసార్ట్స్ ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తామనిజిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మెస్సర్స్ కిరితార రిసార్ట్స్ చీఫ్ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ వి.సత్యనారాయణ,ఆర్కిటెక్ జి.గంగరాజు, టూరిజం రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్ లతో జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా టూరిజం రీజనల్ డైరెక్టర్ మెస్సర్స్ కిరితార రిసార్ట్స్ ను తిరుపతి జిల్లాలో ఏర్పేడు సమీపంలో ఐఐటీకి అతి చేరువలో 80 కోట్ల రూపాయల వ్యయంతో సుమారు 500 మందికి ఉపాధి కల్పించేలా ఈ ప్రాజెక్టను చేపడుతున్నారని జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈనెల ఒకటవ తేదీన గండికోట వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందుకు సంబంధించి అవగాహన ఒప్పందాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబు నాయుడు గారి సమక్షంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అథారిటీ (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం) మరియు మెస్సర్స్ కిరితార రిసార్ట్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,మేనేజింగ్ డైరెక్టర్ మధ్య కుదిరిందన్నారు. ఆ రిసార్ట్ నందు ఆసియాలోనే అతి పెద్దదైన స్విమ్మింగ్ పూల్ ను ఏర్పాటు చేస్తున్నారని అలాగే లగ్జరీ సూట్స్,హిల్ వ్యూ విల్లాలు, క్లబ్ హౌస్ ఇండోర్ మరియు అవుట్డోర్ గేమ్స్ లు ఆడుకునేలా రిసార్ట్స్ ను రూపొందిస్తున్నారన్నారు. ×ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ ,తిరుపతి జిల్లాలో అన్ని వసతులతో, పర్యావరణ హితంతో కూడిన రిసార్ట్స్ ను ఏర్పాటు చేయడం ఎంతో శుభపరిణామమన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆ సంస్థ యాజమాన్యానికి జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ రిసార్ట్ ను త్వరితగతంగా నిర్మించి జిల్లాలోని ప్రజలతోపాటు తిరుపతికి విచ్చేయు పర్యాటకులకు సైతం అందుబాటులో తీసుకురావాలని జిల్లా కలెక్టర్ వారికి సూచించారు.

## భారీగా పెరిగిన విదేశీ మారక నిల్వలు

ముంబై ఆగస్టు 21

దేశ, విదేశీ మారక ద్రవ్య నిల్వల గురించి శుభవార్త వచ్చింది. ఆగస్టు 8తో ముగిసిన వారంలో, మన విదేశీ మారక ద్రవ్య నిల్వలు వి4.74 బిలియన్లకు పైగా పెరిగాయి. ఈ వారం, ఈఅం, బంగారు నిల్వలలో గణనీయమైన పెరుగుదల నమోదు చేసుకుంది. ఆగస్టు 1తో ముగిసిన వారంలో, మన విదేశీ మారక ద్రవ్య నిల్వలలో వి9.3 బిలియన్ల భారీ తగ్గుదల ఉంది.శుక్రవారం(ఆగస్టు 15) నాడు భారత రిజర్వ్ బ్యాంక్ విడుదల చేసిన డేటా ప్రకారం, ఆగస్టు 8, 2025 తో ముగిసిన వారంలో భారతదేశ విదేశీ మారక నిల్వలు వి4.747 బిలియన్లు పెరిగాయి. ఒక వారం ముందు, ఇది వి9.322 బిలియన్లు తగ్గింది. ఇప్పుడు దాని నిల్వలు వి693.618 బిలియన్లకు పెరిగాయి. సెప్టెంబర్ 27, 2024 తో ముగిసిన వారంలో, దాని విదేశీ మారక నిల్వలు రికార్డు స్థాయిలో వి704.885 బిలియన్ల వద్ద ఉండటం గమనించదగ్గ విషయం.రిజర్వ్ బ్యాంక్ విడుదల చేసిన వారపు డేటా ప్రకారం, వారంలో భారతదేశ విదేశీ కరెన్సీ ఆస్తులు పెరిగాయి. ఆగస్టు 8, 2025తో ముగిసిన వారంలో, భారతదేశ విదేశీ కరెన్సీ ఆస్తులు (ఈఅం) వి2.372 బిలియన్లు పెరిగాయి. అంతకుముందు, ఇది వి7.319 బిలియన్లు తగ్గింది. ఇప్పుడు దాని ఈఅం నిల్వలు వి583.979 బిలియన్లకు పెరిగాయి. విదేశీ కరెన్సీ ఆస్తులు లేదా విదేశీ కరెన్సీ ఆస్తులు (ఈఅం) దేశం మొత్తం విదేశీ మారక నిల్వలలో ముఖ్య భాగంగా ఉన్నాయని గమనించాలి. డాలర్ల రూపంలో విదేశీ కరెన్సీ ఆస్తులలో యూరో, పౌండ్, యెన్ వంటి జూయేతర కరెన్సీలలో హెచ్చుతగ్గుల ప్రభావాలు కూడా ఉన్నాయి. రూపాయి విలువ భారీగా తగ్గకుండా నిరోధించడానికి, డాలర్ల అమ్మకంతో సహా ద్రవ్యతను నిర్వహించడం ద్వారా ఆర్‌బిఐ తరచుగా జోక్యం చేసుకుంటుంది. రూపాయి బలంగా ఉన్నప్పుడు ఆర్‌బిఐ వ్యూహాత్మకంగా డాలర్లను కొనుగోలు చేస్తుంది. బలహీనపడినప్పుడు విక్రయిస్తుంది.

## వానలతో అతలాకుతలం

హైదరాబాద్, ఆగస్టు 21

వాతావరణశాఖ ముందుగా హెచ్చరించినట్లే తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వరుణుడు ప్రతాపం చూపిస్తున్నాడు. గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభావంతో పలు జిల్లాలలో లోతట్టు ప్రాంతాలు జలమయమైయ్యాయి. పంటలను వరద నీరు ముంచెత్తింది. వాగులు ,వంకలు ఉప్పొంగుతున్నాయి. నిజామాబాద్ జిల్లా మద్నూర్, డింగ్లీ , రామారెడ్డి మండలాల్లో కుండపోత వర్షాలకు శ్రీరామ్ సాగర్, నిజాం సాగర్ లకు భారీగా వరద పోటెత్తింది. రామారెడ్డి మండలంలోని లింగంపేట వద్ద పుల్కం వాగు, కాసుమత్త వాగులు ఉప్పొంగడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.మద్నూర్ ,డోంగ్లీ మండాల్లో వర్షం దంచికొట్టడంతో నింబూర్ వాడి గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుంది. నింబూర్ నుండి నింబూర్ వాడి మధ్య వాగులు రహదారులను ముంచెత్తడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కామారెడ్డి జిల్లాలో ఎడతెరిపి లేని వర్షాల ప్రభావంతో పది ఇళ్లు కూలాయి. నిజామాబాద్ జిల్లాలో వందకు పైగా చెరువులు నిండలుగా మారాయి. నిజామాబాద్, కామారెడ్డి కలక్టరేట్ లో వరద సహాయం కోసం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు. వరద ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పోలీసులు పహారా కాస్తున్నారు.

భద్రాద్రి, ములుగు జిల్లాల్లో రెడ్ అలర్ట్

ఇదిలా ఉండే భద్రాద్రి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు భారీ వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండటంతో రెడ్ అలెర్ట్ ప్రకటించింది వా?తావరణశాఖ.భూపాలపల్లి జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉండటంతో ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించారు. సంగారెడ్డి, మంచిర్యాల, ఖమ్మం, నిర్మల్, ఆది?లాబాద్, హనుమకొండ, వరంగల్, కామారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు.కామారెడ్డి జిల్లా శెట్లూరు వాగుకు వరద పోటెత్తడంతో వాగులో చిక్కుకున్న ఐదుగురు గొర్రెల కాపురులలో ముగ్గురుని అతి కష్టంమీద రక్షించగలిగారు రెస్క్యూటీమ్. వాగు దాటే పరిస్దితి లేక 500కు పైగా గొర్రెలు వరద ప్రవాహం మధ్య చిక్కుకుపోయాయి. నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి శెట్లూరు వాగుకు వరద ఉధృతికొనసాగుతుండటంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది.

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

వాయివ్య బంగాళాఖాతంలో తాజా మరో అల్పపీడనం ఏర్పడంతో తెలంగాణపై ఆ ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. రేపు వర్షాల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలలో వర్షాల ప్రభావంతో పలు చోట్ల రోడ్లు కొట్టకుపోయాయి. కొమరంభీం జిల్లా సిర్పూర్ మండలంలో వార్ధా నది ఉప్పొంగుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో? సైతం విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మహబూబాద్ జిల్లాలో వరదల ప్రభావంతో ప్రాణనష్టం సంభవించింది. గంగారం మండలంలోని ఏడుపాముల జలపాతంలో ఓ యువకుడు గల్లంతైయ్యాడు. ఖమ్మం మున్నేరు వరద ఉద్రుతి పెరుగుతోంది. మున్నేరు పరివాహక ప్రాంతాలల్లో రెడ్ అలెర్ట్ జారీ చేశారు అధికారులు. ములుగు జిల్లాలలో భారీ వర్షాల ప్రభావంతో జన జీవనం స్తంభించింది. అత్యవసర పరిస్దితిని విధించిన కలెక్టర్, స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. జంపన్న వాగు పొంగిపొర్లడంతో మేడారం పరిసర ప్రాంతాల్లో అనేక గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులకు సెలవులు రద్దు చేయడంతోపాటు ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలకు ఆటంకం కలుగకుండా చూడాలంటూ మంత్రి ఆదేశించారు. మంగపేట, కమలాపూర్ లో పలు కాలనీలను వరద ముంచెత్తింది.పొదుమూరు కాలనీ జలదిగ్బందంలో చిక్కుకుంది.

# స్కాలర్షిప్స్ కొరకు దరఖాస్తులు ఆహ్వానం : సంగారెడ్డి పోస్టల్ ఎస్పీ శ్రీహరి



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 21 :తపాల శాఖ 2025 -26 సంవత్సరానికి గాను దీన్ దయాళ్ స్పర్శ్ పథకానికి గాను 6 వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల నుండి ఫిలాటెలి స్కాలర్షిప్ కొరకు దరఖాస్తులు ఆహ్వానించుచున్నామని సంగారెడ్డి పోస్టల్ డివిజన్ ఎస్పీ డి. శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు నిర్ణీత ఫార్మేట్లో వచ్చేనెల 13 వరకు సంగారెడ్డి డివిజన్ ఆఫీస్ కు దరఖాస్తు చేసుకోవాలని పోస్టల్ ఎస్పీ సూచించారు. దీనిలో భాగంగా ప్రతి తరగతిలో 10 మందికి స్కాలర్షిప్ అందిస్తామని అన్నారు. ప్రతి అవార్డు గ్రహీత కు సంవత్సరం మొత్తానికి 6000 వేల రూపాయలు చెల్లించబడుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో ఫిలాటెలి పట్ల ఆసక్తిని పెంపొందించడం కోసం తపాల శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ స్పర్శ్ యోజన ఫిలాటేలి స్కాలర్షిప్ పథకాన్ని ప్రవేశపెట్టిందని దీనిని సంగారెడ్డి జిల్లా పరిధిలోని పాఠశాలల విద్యార్థులు సద్వినియోగపరుచుకొని లబ్ధి పొందాలని ఎస్పి కోరారు.

# త్వరలో అన్ని మండలాల్లో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్లు:జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, ఆగస్టు 21(భారత శక్తి) : జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలైన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్.. 90 రోజుల్లోనే జిల్లాలోని అన్ని మండలాల్లో అమలులోకి రానున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో యూనిక్ గా ఏర్పాటు కానున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ భవన నిర్మాణాల ప్రణాళిక, డిజైన్ల గురించి జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి జేసీ అదితిసింగ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ వారు రూపొందించిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ భవనాల నిర్మాణాల డిజైన్లను పవర్ పాయింట్ ద్వారా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నూతనంగా రూపుదిద్దుకోనున్న స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్మాణాలు అన్ని మండలాల్లో ఒకే డిజైన్ తో ఉండాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఇప్పటికే కడప నగరంలో నిర్వహణలో ఉన్న స్మార్ట్ కిచెన్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని, అదే స్ఫూర్తితో జిల్లాలోని అన్ని మండలాల్లో స్మార్ట్ కిచెన్ షెడ్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను రూపొందించాలన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత శుచిగా, రుచికరంగా, తాజాగా విద్యార్థులకు అందించే లక్ష్యంగా ప్రతి మండలంలో ఒక ప్రధాన పాఠశాలలో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. ఈ షెడ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించి 60 రోజుల్లో సివిల్ వర్క్ పూర్తి చేసి, మరో 15 రోజుల్లో అన్ని రకాల పరికారాలను ఏర్పాటు చేసి ట్రయిల్ రన్ నిర్వహించాలన్నారు. ఈ నిర్మాణ ప్రక్రియ మొత్తం 90 రోజుల్లోపే పూర్తి చేసి కిచెన్ షెడ్లను నిర్వహణలోకి తీసుకురావాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీవో హజరతయ్య, డీఈవో శంశుద్దిన్, డ్వామా పీడి ఆదిశేషారెడ్డి, హౌసింగ్ పీడి రాజా రత్నం, ఎడిపి యంగ్ ప్రొఫెషనల్స్, ఎస్ఎస్ఏ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగల్ విండ్ పద్ధతిలో వినాయక మండపాలకు అనుమతిః ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



తిరుపతి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21(భారత శక్తి): తుడా మైదానంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో వినాయక మహోత్సవ కమిటీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. వీధుల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వాళ్ళు మహోత్సవ కమిటీని సంప్రదించి అనుమతులు పొందాలని ఆయన కోరారు. ఈ నెల 27వ తేది జరిగే వినాయక చవితిని సాంప్రదాయబద్ధంగా చేసుకోవాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నారని ఆయన చెబుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ తో చేసిన వినియాక విగ్రహాల స్థానంలో మట్టితో చేసిన విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఈనెల 31 వ తేది నిమజ్జనం చేయాలని నిర్ణయించినందున ప్రజలంతా ఆ రోజు కేటాయించిన సమయం ప్రకారం మండపాల నుంచి విగ్రహాలను వినాయక సాగర్ కు తరలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారయంత్రాంగం చేస్తోందని ఆయన తెలిపారు. ప్రజలు నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ఆయన కోరారు. వినాయక మండపాల ఏర్పాటు, నిర్వహణకు సంబంధించి కాల్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు కార్పోరేషన్ కమీషనర్ మౌర్య తెలిపారు. ఎటువంటి ఫిర్యాదులు ఉన్నా ఈ కాల్ సెంటర్ కు తెలిపితే వెంటనే చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. మండపాల ఏర్పాటుకు సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు ఉచితంగా ఇస్తామని ఆమె తెలిపారు. గత ఏడాది ఐదు వందల అప్లికేషన్లు వచ్చినట్లు ఆమె చెప్పారు. ప్రజలు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా విగ్రహ మండపాల ఏర్పాటు చేసుకోవడంతో పాటు నిమజ్జనానికి సహకరించాలని ఆమె కోరారు. పర్యావరణ హితమైన విగ్రహాలను ప్రజులు పూజించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణా, కార్పోరేటర్ అన్నా అనిత, నవీన్ కుమార్ రెడ్డి, రాజా రెడ్డి, గుండాల గోపి తదితరులు పాల్గొన్నారు.

# వైరా రిజర్వాయర్ ను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**-పర్యటకుల అవసరాలు, బోటింగ్, వసతుల కల్పనలకు చర్యలు**

**-మత్స్యకారుల జీవనోపాధికి చేపలు అందించేందుకు చర్యలు చేపట్టాలి.**



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), ఆగష్టు 21:పర్యాటక ప్రాంతాలలో మౌళిక వసతుల ఏర్పాటుతో, పర్యాటకంలో జిల్లాను ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం వైరా కేంద్రంలోని రిజర్వాయర్ పర్యాటక ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించారు. రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతం గుట్టలను, బోటింగ్ ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. కావాల్సిన మౌళిక వసతుల ఏర్పాటు గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆనకట్ట సమీపంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం మత్స్య విత్తన క్షేత్రం ను కలెక్టర్ అనుదీప్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మత్స్య శాఖ విత్తన కేంద్రంలో మౌళిక వసతులను పరిశీలించారు. మత్స్యశాఖ విత్తన కేంద్రంలో పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతాన్ని టూరిజం శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. బోటింగ్, కాటేజ్ గదులు, బిల్డింగ్ మరమ్మత్తులకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు.మత్స్యకారులకు జీవనోపాధి కల్పించడం కోసం జిల్లాకు సంబంధించి మత్స్యకార సహకార సంఘాలు, వేల మంది సభ్యులందరికీ ఉపయోగపడే విధంగా చెరువులలో చేప పిల్లలు సరఫరా చేయడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట మత్స్య శాఖ ఎడీ శివప్రసాద్, జిల్లా టూరిజం శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, వైరా తహసిల్దార్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వేణు, అధికారులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి ఆర్థిక పరిపుష్టి చేకూరాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, ఆగస్టు 21(భారత శక్తి) : గ్రామాల్లో సుస్థిర జీవనోపాధులను నెలకొల్పి రైతులకు ఆర్థిక పరిపుష్టి చేకూర్చేలా.. రైతు ఉత్పత్తి సంస్థ (ఎఫ్.పి.ఓ.)లు, స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో గ్రామీణాభివృద్ధి, బ్యాంకింగ్, వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన అంధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లా అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడవాలంటే అన్ని ప్రాధాన్యతా రంగ శాఖలు సమన్వయంతో కేటాయించిన లక్ష్యాలను అధిగమించాలన్నారు. ముందుగా అన్ని గ్రామాల్లో సామాజిక స్థితిగతులు, ఆర్థిక స్థితిగతులు, అక్కడ అందుబాటులో ఉన్న వనరులు, వనరులను సద్వినియోగం చేసుకునేందుకు చేపట్టాల్సిన చర్యలకు సంబందించిన ప్రణాళికలు రూపొందించడం వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని అన్ని అన్ని గ్రామాల్లో సుస్థిర జీవనోపాధి, ఆర్థిక అభివృద్ధి సాధనకు అవసరమైన చర్యల్లో భాగంగా.. స్వయం సహాయక సంఘాలను, రైతు ఉత్పత్తి సంస్థ (ఎఫ్.పి.ఓ.)లను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. జిల్లాలో 25 సంవత్సరాలుగా గ్రామీణాభివృద్ధి సంస్థ (సెర్ప్) పేదరిక నిర్మూలన కోసం కృషిచేస్తోందన్నారు. 26,965 స్వయం సహాయక సంఘాల ద్వారా 2.62 లక్షల మంది మహిళలు ఆర్థికంగా లబ్ది పొందుతున్నారన్నారు. వివిధ రంగాల్లో విభిధ రకాలుగా జీవనోపాధి పొందుతూ సాధికారత దిశగా అడుగులేస్తున్నారన్నారు. అధికశాతం వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉపాధి పొందుతున్నారన్నారు. స్వయం సహాయక సంఘాలు, ఎఫ్.పి.ఓ. లను ఒకే గొడుగు క్రింద చేర్చి ప్రధాన్యత రంగాలకు సంబంధించి అన్ని రకాల వనరులను సద్వినియోగం చేస్తూ ఆయా కుటుంబాలకు ఆర్థిక పరిపుష్టి చేకూర్చేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని గ్రామాల్లో వ్యవసాయం, ఉద్యాన, పాడి పరిశ్రమ, పశు సంపద, పౌల్ట్రీ, మత్స్య సంపద, పట్టుపరిశ్రమ, కుటీర పరిశ్రమలు, వివిధ ఫైనాన్షియల్ కార్పోరేషన్ ల ద్వారా, బ్యాంకుల సహకారం ద్వారా, రైతు సంఘాలు, స్వయం సహాయక సంఘాల ప్రధాన భాగస్వామ్యంతో.. ఒక గ్రామానికి అన్ని రకాలుగా ఆర్థిక పరిపుష్టి జరుగుతుందన్నారు.కార్యక్రమంలో డీఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి గ్రామాల్లో సుస్థిర జీవనోపాధి కల్పన పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ సమావేశంలో బ్యాంకు, వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, హార్టికల్చర్, సిరి కల్చర్, ఫిషరీస్, పరిశ్రమల శాఖ, వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన ల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలి: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**-ప్రతి ఆసుపత్రి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**

**-ప్రైవేట్ ఆసుపత్రులలో ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలి**

**-ఆరోగ్య శ్రీ, సీఎం రిలిఫ్ ఫండ్ లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**-ఆసుపత్రులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), ఆగష్టు 21:హెచ్.ఎం.ఎస్, వైద్య ఖర్చుల నియంత్రణ, పి.సి.పి.ఎన్.డి.టి, ఇతర యాక్ట్ లపై ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ




మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రైవేట్ డాక్టర్లు, ప్రైవేట్ హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ లకు బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన, శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వైద్య రంగానికి సంబంధించి చట్టాల పట్ల ప్రైవేట్ ఆసుపత్రుల వారికి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, హాస్పిటల్ మేనేజ్మెంట్ సిస్టం (హెచ్.ఎం. ఎస్.), వైద్య ఖర్చుల నియంత్రణ, పిసి పి.ఎన్.డి.టి., క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, ఎంటిపీ యాక్ట్, ఐ.వి.ఎఫ్. సరోగసి నియమాలు పాటిస్తూ నాణ్యమైన సేవలు ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో సంబంధిత చట్టాలపై ట్రైనర్ల ద్వారా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. మన వాహనాలకు ఏ విధంగా రిజిస్ట్రేషన్, లైసెన్స్ తీసుకుంటామో, అదే విధంగా ప్రైవేట్ ఆసుపత్రులు కూడా తప్పనిసరిగా వంద శాతం క్లినికల్ రిజిస్ట్రేషన్ యాక్ట్ క్రింద రిజిస్టర్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రైవేటు ఆసుపత్రులు పాటించాల్సిన నిబంధనలు ప్రభుత్వం నిర్ణయిస్తుందని అన్నారు. ప్రతి ఆసుపత్రిలో వివిధ వైద్య సేవలకు వసూలు చేసే ఫీజుల వివరాలు, ధరల పట్టిక ప్రదర్శించాలని అన్నారు. నిరుపేదలకు ఎంపానెల్మెంట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల చికిత్స అందించాలని ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం అమలు చేస్తుందని, ఈ పథకం పట్ల అక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఒకే చికిత్సకు సీఎం రిలిఫ్ ఫండ్, ఆరోగ్య శ్రీ రెండు చోట్ల క్లెయిమ్స్ చేస్తున్నారని, ఈ పద్ధతి మారాలని అన్నారు. ఐ.వి.ఎఫ్ ఫర్టిలిటీ సెంటర్ నిర్వహణలో నిబంధనలు పాటించాలని అన్నారు. హైదరాబాద్ కేసులో టెస్ట్ ట్యూబ్ బేబి నుంచి మానవ రవాణా వరకు తప్పులు జరిగాయని, అటువంటివి నివారించేందుకు మనం నిబంధనలు పాటించాలని అన్నారు. ఫర్టిలిటి సెంటర్, ఐ.వి.ఎఫ్. క్లినిక్, జెనెటిక్ కౌన్సిలింగ్, నర్సింగ్ హోమ్, డయాగ్నొస్టిక్, స్పీచ్ థెరపీ వంటి అనేక రకాల ఆసుపత్రులు వస్తున్నాయని, వీరందరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. స్పీచ్ థెరపీ పేరుతో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, అక్కడ క్వాలిఫైడ్ వైద్యులు ఉన్నారా వంటి అంశాలు పరిశీలన చాలా అవసరమని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా పార్కింగ్ సౌకర్యం, అగ్ని ప్రమాదాల నివారణకు వాహనాలు వచ్చేలా ఫైర్ క్లియరెన్స్ ఉండాలని అన్నారు. హైదరాబాద్ లో ఓల్డ్ సిటీ లో అగ్ని ప్రమాదం కారణంగా ఒక ఇంట్లో మూడు తరాలకు చెందిన ప్రజలు మరణించారని, ఫైర్ సేఫ్టీ నిబంధనలను ఆసుపత్రులు తప్పనిసరిగా పాటించాలని, ఇందులో ఎటువంటి సడలింపు ఇవ్వడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు, టీబీ నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు తమ సహకారం అందిస్తున్నారని అన్నారు. ఆరోగ్యకరమైన ఖమ్మం జిల్లాను తయారు చేయడంలో ప్రైవేట్ ఆసుపత్రులు తమ సహకారం అందించాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి.సి.పి.ఎన్.డి.టి, ఇతర చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఐ.ఎం.ఏ. జిల్లా అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లింపుపై హై కోర్టు స్టే ఇచ్చిందని, దీనిని మున్సిపాలిటీ లలో అమలు అయ్యేలా చూడాలని అన్నారు. చిన్న ఆసుపత్రులకు ఫైర్ సేఫ్టీ అంశంలో కొంత సడలింపు ఇవ్వాలని అన్నారు. అనంతరం ప్రైవేటు ఆస్పత్రుల నిర్వహణ పట్ల ప్రైవేట్ వైద్యులు అందించిన సూచనలు, సలహాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. బి. కళావతి బాయి, డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్ గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. చందు నాయక్, డా. వెంకట రమణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ., స్టేట్ టి.ఓ.టి. లు డా. కల్పన తోరన్, ఎస్.ఎం.ఓ. డా. మురారి రాజేంద్రప్రసాద్, డాక్టర్ నారాయణ మూర్తి, ప్రభుత్వ, ప్రైవేట్ గైనకాలాజిస్టులు, రేడియోలజిస్టులు, డాక్టర్లు, హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్లు, డెమో సుబ్రహ్మణ్యం, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్, డిపిఎం. దుర్గ, హెల్త్ ఎడుకేటర్ అన్వర్, డిడిఎం. నాగరాజు, డిఎస్ఓ వేణు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలేవి పారిశుద్ధ్య సిబ్బంది జాడేది




ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21 (భారత శక్తి) : ములుగు మునిసిపాలిటీ సిబ్బంది పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వర్తించక పోవడంతో జిల్లా కేంద్రంలోని అంతర్గత రోడ్లు అద్వానంగా తయారయ్యాయి. మరి కొన్ని కాలనీలలోని రోడ్లకు ఇరువైపులా కాలువలు లేక ఎక్కడి నీరు అక్కడే నిలిచి దోమలు విపరీతంగ వృద్ధి చెంది పలు కాలనీలోని ప్రజలు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి విష జ్వరాల బారిన పడి విల విల లాడుతున్నారు. కాగా మునిసిపాలిటీగా మారిన ములుగు పట్టణ ప్రజలకు కనీస సౌకర్యాలతో పాటు పనులు జరుగక పోవడమే కాక మున్సిపాలిటీ అధికారులు ఉన్న సిబ్బందితో సరిగా పనిచేయించకపోవడం వల్ల ఎక్కడ నీరు అక్కడే నిల్వ ఉండడంతో మురుగుగా మారి దోమలు, ఈగలు గుడ్లు పెట్టి విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయి. వివిధ కాలనీ వాసులు ములుగు మునిసిపాలిటీ ఆఫీసు చుట్టూ తిరుగుతేనే తప్పా పారిశుద్ధ్య పనులు చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు కనీసం దోమల నివారణకు క్లోరైనేషన్ పనులు చేసి దోమల బారి నుండి రక్షించే వారని ములుగు మున్సిపాలిటీ అయిన తరువాత కనీసం పలు కాలనీల్లో శుభ్రత పనులు చేపట్టకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న కాల్వలు పూర్తిగా కూడిపోయాయి. దీంతో మురుగు నీరు పారకపోవడంతో నిల్వ ఉండి దుర్వాసనతో పాటు దోమలు.. ఈగల బెడద పెరిగిందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. కాల్వల్లో పిచ్చి మొక్కలు పెరిగి దర్శనమిస్తున్నాయి.ములుగు మునిసిపాలిటీలో మురుగు కాల్వల పరిస్థితి..కాల్వలు లేక, మురుగు నీరు పారక, ఇబ్బందులు తప్పక..

జిల్లా కేంద్రంతో పాటు మునిసిపాలిటీ పరిధిలోని రంగారావుపల్లి, బండారుపల్లి, జాకారంలో సైడు కాల్వలు లేక, ఉన్నవాటిని సరిగా పూడిక తీయక మురుగు నీరు బయటకు వెళ్లకపోవడంతో ప్రజలు సతమతమవుతున్నారు. దుర్వాసనతో పాటు, దోమలు వ్యాపించి వ్యాధుల బారిన పడుతున్నారు. పలు మార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్నా ఫలితం శూన్యమని, పలు పత్రికల్లో ప్రకటనలు వచ్చిన స్పందించకపోవడం, ఏదో మొక్కుబడిగా బ్లీచింగ్ పౌడర్ చల్లి, మీదమీదనే పనులు చేసి చేతులు దులుపుకుంటున్న మునిసిపాలిటీ సిబ్బందని ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని 163 వ జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఆదర్శనగర్ కాలనీ తో పాటు కాలువలు లేని పలు కాలనీలలో తక్షణమే కాల్వల నిర్మాణం పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## అదనపు కలెక్టర్ కు శు భాకాంక్షలు తెలిపిన రైస్ మిల్లర్స్



ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21 (భారత శక్తి ) : ములుగు జిల్లా అదనపు కలెక్టర్ సి హెచ్.మహేందర్ జీ ని గురువారం ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మహేందర్ జీ కి పుష్ప గుచ్చము అందించి అనంతరం మహేందర్ జీ ని శాలువాలతో సత్కరించి జన్మదిన వేడుకలను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.సి.ఎస్ రామ్ పతి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్, జిల్లా సీనియర్ రైస్ మిల్లర్లు గోపు వాసుదేవరెడ్డి, మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దయాళ్ స్పర్శ్ యోజన" ఫిలాటెలీ స్కాలర్షిప్ పథకం 2025-26




కడప, ఆగస్టు 21(భారత శక్తి) : భారతీయ డాక్ విభాగం, కడప డివిజన్ నుండి విద్యార్థులకు శుభవార్త 6 నుండి 9 తరగతుల వరకు చదువుతున్న మేధావి విద్యార్థుల కోసం "దీన్ దయాళ్ స్పర్ యోజన" ఫిలాటెలీ స్కాలర్షిప్ పథకాన్ని 2025-26 విద్యా సంవత్సరం కోసం ప్రకటించింది.

పథకం గురించి : మంచి విద్యా రికార్డు ఉన్న మరియు ఫిలాటెలీని అభిరుచిగా కలిగిన 6-9 తరగతుల విద్యార్థులకు ఫిలాటెలీ క్విజ్ మరియు ప్రాజెక్ట్ ఆధారంగా స్కాలర్షిప్ అందించబడుతుంది. ప్రతి స్కాలర్షిప్ గ్రహీతకు సంవత్సరానికి ?6,000/- (నెలకు ?500/-) అందించబడుతుంది.అర్హత షరతులు :భారతదేశంలోని ప్రభుత్వ లేదా ప్రైవేట్ గుర్తింపు పొందిన పాఠశాలల 6-9 తరగతుల విద్యార్థులు. పాఠశాలలో ఫిలాటెలీ క్లబ్ సభ్యుడిగా ఉండాలి లేదా వ్యక్తిగత ఫిలాటెలీ డిపాజిట్ ఖాతా కలిగి ఉండాలి. 2025 చివరి పరీక్షలలో కనీసం 60 శాతం మార్కులు లేదా సమానమైన గ్రేడ్ సాధించి ఉండాలి (%ూజ/ ూ% విద్యార్థులకు 5శాతం రాయితీ)

ఎంపిక ప్రక్రియ : స్థాయి 1: ఫిలాటెలీ వ్రాత పరీక్ష.

తేదీ: సెప్టెంబర్ 30, 2025

దరఖాస్తు చివరి తేదీ: సెప్టెంబర్ 16, 2025

50 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు (ఒక గంట సమయం)

ప్రతి ప్రశ్న ఒక మార్కు, నెగటివ్ మార్కింగ్ లేదు

స్థాయి 2: ఫిలాటెలీ ప్రాజెక్ట్.

వ్రాత పరీక్షలో ఎంపికైన విద్యార్థులు 15 రోజుల్లో ప్రాజెక్ట్ సమర్పించాలి. 4-5 పేజీలు, గరిష్టంగా 16 స్టాంపులు, 500 పదాలు

పరీక్ష అంశాలు: కరెంట్ అఫైర్స్ (5), చరిత్ర (5), సైన్స్ (5), క్రీడలు/సంస్కృతి/వ్యక్తిత్వాలు (5), భూగోళశాస్త్రం (5), స్థానిక ఫిలాటెలీ (10), జాతీయ ఫిలా టెలీ (15)స్కాలర్షిప్ వివరాలు: మొత్తం 40 విద్యార్థులు ఎంపిక (ప్రతి తరగతి నుండి గరిష్టంగా 10 మంది), సంవత్సరానికి 76,000/- (నెలకు 500/-), ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ లేదా పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలో జమ చేయబడుతుంది.

దరఖాస్తు విధానం: అన్నమయ్య జిల్లా మరియు కడప జిల్లా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సెప్టెంబర్ 16, 2025 లోపు స్పీడ్ పోస్ట్ ద్వారా ఈ చిరునామాకు దరఖాస్తు పంపాలి:

%The Superintendent of Post Offices.
Cuddapah Division.
Cuddapah-516001.

%ముఖ్యమైన షరతులు: స్కాలర్షిప్ కాలంలో మంచి ప్రవర్తన మరియు క్రమమైన అధ్యయనం కొనసాగించాలి. ఫిలాటెలీ డిపాజిట్ ఖాతా సక్రియంగా ఉండాలి. గత సంవత్సరం ఎంపికైన విద్యార్థులు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి.

కావున, విద్యార్థులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కడప పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్, శ్రీ. జి . రాజేష్ తెలియజేశారు. మరిన్ని వివరాల కోసం / తదువరి సమాచారం కొరకు దగ్గరలోని తపాలా కార్యాలయం నందు సంప్రదించగలరని ఆయన తెలిపారు.

## గ్రామాలలో, పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 21: వర్షాల ప్రభావంతో నీరు నిల్వ ఉండి అధికంగా దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో పాశుద్ధ్య కార్యక్రమాలను జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాలు కురిసిన అనంతరం వాన నీరు నిలిచి ఉండి ఆ నీటిలో దోమలు గుడ్డు పెట్టి దోమలు అధికంగా వృద్ధి చెందాయని అధికారులు జిల్లా వ్యాప్తంగా గ్రామాలు పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు మరింత పకడ్బందీగా నిర్వహించి ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, డ్రైనేజీలు శుభ్రం చేయాలని, డ్రై డే రెగ్యులర్ గా నిర్వహించాలని అన్నారు. మరొకసారి జిల్లాలో భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున మున్సిపాలిటీలో ఎక్కడ కూడా డ్రైనేజీలు బ్లాక్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వనమహోత్సవం కార్యక్రమం ద్వారా కామారెడ్డి మున్సిపాలిటీకి నిర్దేశించిన రెండు లక్షల మొక్కలను ఈ నెల చివరిలోగా నాటి జియో ట్యాగింగ్ చేసి ఆన్లైన్లో వివరాలను పొందుపరచాలని, కలెక్టరేట్ ఆవరణలో మియావకి పద్ధతిలో మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని, వర్షాలలో దెబ్బతిన్న పట్టణంలోని రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి ని ఆదేశించారు.

# ఉప్పలయ్య కుటుంబాన్ని పరామర్శించిన అంబేద్కర్ సేవ సమితి సభ్యులు.



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగస్టు21:వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన కందికట్ల ఉప్పలయ్య తనకున్న గేదెలను కాసుకుంటూ జీవిస్తూ ఉండేవాడు. ఈ సందర్భంలో గత పది రోజుల క్రితం గేదెలను కాసుకుంటూ సమీపన గల వాగులో కాలుజారి వాగు నీటిలో కొట్టుకుపోయి అకాల మరణం చెందారు. అకాల మృతి చెందిన ఆయన కుటుంబాన్ని నారాయణపురం గ్రామానికి చెందిన అంబేద్కర్ సేవా సమితి సభ్యులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

ఉప్పలయ్య కుటుంబ సభ్యులకు ఆ దేవుడు ధైర్యాన్ని మనశ్శాంతిని ప్రసాదించాలని, ఈ సందర్భంగా అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో 100 కిలోల బియ్యాన్ని ఉప్పలయ్య కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ కందికట్ల ఉప్పలయ్య మరణం ఊహించనిదని, ఆయన మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, నారాయణపురం గ్రామం లో ఆయన అందరికీ తలలో నాలుక లాగా ఉండేవారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు కందికట్ల వెంకన్న,కందికట్ల బిక్షపతి, సేవా సమితి అధ్యక్షులు కందికట్ల సునీల్ కుమార్, కార్యదర్శి స్కైలాబ్ బాబు, ఉపాధ్యక్షులు కందికట్ల రాజు, కందికట్ల ప్రవీణ్ కుమార్, గోగుల బాబు, కందికట్ల భాస్కర్, సింగారపు రమేష్, కందికట్ల రాంబాబు,సింగారపు వెంకన్న, ముత్యాల రాజు, హరీష్, స్వామి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత కూరగాయల మార్కెట్ కు స్థల పరిశీలన : జిల్లా కలెక్టర్ దివాకర



ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21 (భారత శక్తి) : జిల్లా కేంద్రంలో నూతనంగా కూరగాయలు, మాంసము విక్రయించేందుకు స్థల పరిశీలన చేసి నూతన మార్కెట్ నిర్మాణమునకు ప్రతిపాదనలను వెంటనే అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ ను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి సందర్శించారు.అనంతరం బండారుపల్లి రోడ్డు లోని జిల్లా పశు వైద్యశాఖ కార్యాలయ ఆవరణము ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఒకే మార్కెట్ ఉన్నందున, జిల్లా పశు వైద్య శాఖ కార్యాలయ ఆవరణంలో కొత్త మాస్టర్ ప్లాన్ ప్రకారం వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను నిర్మించుటకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ జనగాం సంపత్, పంచాయతీరాజ్ ఈ ఈ అజయ్ కుమార్, జిల్లా పశు వైద్య శాఖ అధికారి కొమురయ్య, ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణేష్ విగ్రహాలను వాడుదాం... పర్యావరణ పరిరక్షణకు చేయూతనిద్దాం: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



వైయస్సార్ కడప జిల్లా, ఆగస్టు 21(భారత శక్తి ): సహజ రంగులతో తయారు చేసిన మట్టి గణేష్ విగ్రహాలను వాడి వాటిని ప్రోత్సహించాలని, పర్యావరణ పరిరక్షణకు మన వంతు బాధ్యత గా చేయూతను అందిద్దామని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. వినాయక చవితి విశిష్టతను కాపాడేందుకు మనమందరము సమిష్టిగా కృషిచేయడం వల్ల ఒక గొప్ప మార్పును సాధించవచ్చునన్నారు. సహజ రంగులతో మట్టి విగ్రహాలను తయారు చేయడం స్వచ్ఛతకు ఒక చిహ్నమే గాక.. ఖర్చుకూడా తగ్గి ఆర్థికంగా కూడా కొంత వెసులుబాటు కలుగుతుందన్నారు. మనమందరము వినాయకుని పండుగను పర్యావరణానికి అనుకూలంగా. జరుపుకుందామన్నారు. మన చెరువులు,జలవనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గిందామనీ అన్నారు.చెరువులు, సరస్సులు జలాశయాలు, జీవరాశుల మనుగడ ముఖ్యమని వాటి సంరక్షణ మనందరి బాధ్యత అన్నారు.వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు విషపదార్థాల వినియోగం వలన జలవనరులు కాలుష్యానికి గురవుతున్నాయన్నారు. వీటి వలన జలవనరుల నాణ్యత తగ్గడంతో పాటు వృక్ష, జంతు జీవనం పై ప్రభావము కలుగుతుందన్నారు. నీటిలో విష రసాయన వ్యర్థాలు కలవడం వలన ఊపిరితిత్తులతో పాటు, చర్మ, రక్త, కంటి సంబంధ వ్యాధులతో పాటు ఇతర వ్యాధులు వస్తాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ మట్టితో తయారుచేసిన వినాయకుని ప్రతిమలను వినియోగించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు.

## ఉప్పలయ్య కుటుంబాన్ని పరామర్శించిన అంబేద్కర్ సేవ సమితి సభ్యులు.



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగస్టు21:వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన కందికట్ల ఉప్పలయ్య తనకున్న గేదెలను కాసుకుంటూ జీవిస్తూ ఉండేవాడు. ఈ సందర్భంలో గత పది రోజుల క్రితం గేదెలను కాసుకుంటూ సమీపన గల వాగులో కాలుజారి వాగు నీటిలో కొట్టుకుపోయి అకాల మరణం చెందారు. అకాల మృతి చెందిన ఆయన కుటుంబాన్ని నారాయణపురం గ్రామానికి చెందిన అంబేద్కర్ సేవా సమితి సభ్యులు ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఉప్పలయ్య కుటుంబ సభ్యులకు ఆ దేవుడు ధైర్యాన్ని మనశ్శాంతిని ప్రసాదించాలని, ఈ సందర్భంగా అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో 100 కిలోల బియ్యాన్ని ఉప్పలయ్య కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ కందికట్ల ఉప్పలయ్య మరణం ఊహించనిదని, ఆయన మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, నారాయణపురం గ్రామం లో ఆయన అందరికీ తలలో నాలుక లాగా ఉండేవారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు కందికట్ల వెంకన్న,కందికట్ల బిక్షపతి, సేవా సమితి అధ్యక్షులు కందికట్ల సునీల్ కుమార్, కార్యదర్శి స్కైలాబ్ బాబు, ఉపాధ్యక్షులు కందికట్ల రాజు, కందికట్ల ప్రవీణ్ కుమార్, గోగుల బాబు, కందికట్ల భాస్కర్, సింగారపు రమేష్, కందికట్ల రాంబాబు,సింగారపు వెంకన్న, ముత్యాల రాజు, హరీష్, స్వామి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల మహిళకు డాక్టరేట్



సంగారెడ్డి( గుమ్మడిదల) భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 21 : హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పట్టాను ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన 84వ స్నాతకోత్సవం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ, ఇస్రో చైర్మన్, డాక్టర్ నారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ చేతులమీదుగా సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన పాస్టర్ దినాకర్, సువర్ణ, కుమార్తె డాక్టర్ గట్ట గళ్ళ తబిత అందుకోవడం జరిగింది. చిన్నతనం నుంచే విద్య పట్ల ఆసక్తి కనబరిచి పలు ప్రశంసలు అందుకున్నారు .

విద్యాభ్యాసం కేంద్రీయ విద్యాలయం - ఎయిర్‌ఫోర్స్ అకాడమీ అన్నారం, దుండిగల్ లో అభ్యసించారు. సికింద్రాబాద్ లోనీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజీలోని బీకాం విద్యను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఏం,కాం విద్యను అలాగే వాణిజ్య శాస్త్రం లో పి హెచ్ డి విద్యను అభ్యసించారు. ప్రస్తుతం మెదక్ పట్టణంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్ కృష్ణ కుమార్ సలహా మేరకు ఆయన ఆధ్వర్యంలో ( పని స్థల అసభ్యత ఉద్యోగ సంతృప్తి పై ప్రభావం ప్రభుత్వ ప్రైవేట్ రంగ బ్యాంకులపై అధ్యాయనం ) అనే అంశంపై అధ్యయనం చేస్తూ పూర్తి అవగాహన అవలంబించారు. సమాజంకు కూడా అవగాహన కల్పిస్తూ తనదైన శైలిలో చదువును అభ్యసించే యువతీ యువకులకు మార్గదర్శక నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టరేట్ అవార్డును నా తల్లిదండ్రుల ముందు అందుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. సమాజ పట్ల మరింత బాధ్యతను పెంచినట్లు అయిందని దేశానికి తమ వంతు సేవ సహకారం అందిస్తానని అన్నారు.తమ కూతురు డాక్టరేట్ పొందుకోవడం చాలా ఆనందంగా ఉందని తల్లిదండ్రులు అన్నారు. గ్రామంలోని పలువురు స్పందిస్తూ చిన్నతనం నుంచి చదువులో చలాకీగా ఉంటూ దేశానికి ఏదో సేవ చేయాలని ముఖ్య ఉద్దేశంతో ఉంటుందని భావితరాలకు తమ నుండి ఏదో ఉపయోగం అందివాలనే ఆశ భావంతో ఉంటారని అన్నారు.

# నేటి నుండి పనుల జాతర ప్రారంభం

## గ్రామీణాభివృద్ధి జిల్లా అధికారి ఎం.శ్రీనివాస్ రావు



ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21 (భారత శక్తి) : రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 22 నుండి "పనుల జాతర" కార్యక్రమం పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించబడుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, ఎం. శ్రీనివాస్ రావు గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీల లో ఇప్పటికే పూర్తయిన పనులను ప్రారంభించడం తో పాటు, కొత్త పనులకు భూమి పూజలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.ఉపాధి హామీ పథకం ( ఎం జి ఎన్ఆర్ ఈజిఎస్) పనులు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ పనులు,స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్ బి ఎం) పనులు ఉంటాయన్నారు.

ప్రధానంగా పనులు కమ్యూనిటీ శౌచాలయు సముదాయములు, పశువుల కొట్టాలు, కోళ్లు, మేకల షెడ్లు, వ్యవసాయ బావులు, చెక్ డ్యాములు, తోటలు, ఉద్యానవనాలు, నాడేప్ కంపోస్టు గుంతలు, అజోల్ల నిర్మాణం, పాఠశాల మరుగుదొడ్లు, భవన పైకప్పు వర్షపు నీరు నిల్వ నిర్మాణాలు, ఈత, తాటి చెట్ల నాటడం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం,గ్రామ పంచాయితీ భవనాలు, అంగన్ వాడీ భవనాలు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహాణ షెడ్లు, సి.సి. రోడ్లు, కమ్యూనిటీ నీరు నిల్వ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిపాలనా 2025-26 ఆర్థిక సంవత్సరానికి పనుల చర్య ప్రణాళిక ఖారారు చేసింది. ఈ ప్రణాళికలో మొత్తం 816 పనులకు రూ.33.42 కోట్లు రూపాయలు వ్యయం కేటాయించబడిందని ఆయన తెలిపారు.

# గణేష్ నవరాత్రులను శాంతియుతంగా నిర్వహించాలి: పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 21(భారత శక్తి):కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజలు గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా, శాంతియుతంగా జరుపుకోవాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సూచించారు. ఈ సందర్భంగా గురువారం పలు మార్గదర్శకాలను జారీ చేశారు. తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలన్నారు.గణేష్ మండపాలను ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలీసు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. గణేష్ ప్రతిమ ఎత్తు, మండపం ఏర్పాటు చేసే స్థలం, నిమజ్జనం తేదీ, నిమజ్జనం ప్రదేశం వంటి వివరాలను తెలంగాణ పోలీస్ వెబ్‌సైట్ (%https://policeportal.tspolice.gov.in/index.htm%) లో నమోదు చేయాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు అనుమతులు జారీ చేస్తారనీ తెలియజేశారు.అనుమతి పత్రం, క్యూఆర్ కోడ్, మరియు పోలీస్ సూచనలను మండపం వద్ద స్పష్టంగా ప్రదర్శించాలనీ తెలిపారు.

:: నిర్వహణ మరియు భద్రతా చర్యలు::

మండపాలకు విద్యుత్ కనెక్షన్లు విద్యుత్ శాఖ అనుమతితోనే తీసుకోవాలి. ప్రమాదాలు జరగకుండా నాణ్యత గల వైర్లు వాడాలి.అగ్ని ప్రమాదాలు నివారించడానికి నీటి బకెట్లు, ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచాలన్నారు. శబ్ద కాలుష్యం నివారించడానికి కేవలం రెండు స్పీకర్లు మాత్రమే వాడాలి.

వృద్ధులు, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరిమిత శబ్దంతో పాటలు పెట్టాలన్నారు. మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ తప్పనిసరిగా ఉండాలి. కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్లు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలి. నిమజ్జనం సమయంలో ప్రతి మండపం నుంచి కనీసం ఐదుగురు బాధ్యత గల సభ్యులు ఉండాలి.

:: నిషేధిత కార్యకలాపాలు::

మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకర నృత్యాలు చేయడం పూర్తిగా నిషేధం అన్నారు. మత సామరస్యాన్ని దెబ్బతీసేలా ప్రసంగాలు లేదా పాటలు ప్రదర్శించకూడదు. పోలీస్ తనిఖీల కోసం మండపం వద్ద ఒక పాయింట్ పుస్తకం తప్పనిసరిగా ఉంచాలి.

:: అనుమానాస్పద అంశాలపై అప్రమత్తత::

అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.గణేష్ నవరాత్రులు శాంతియుతంగా, సురక్షితంగా జరగడానికి అన్ని మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కమిషనర్ గౌష్ ఆలం విజ్ఞప్తి చేశారు.

# హెచ్ఐవి పై అవగాహన సదస్సు

## -వ్యాధి వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలి

## -జిల్లా వైద్యాధికారి వెంకటరమణ





కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 21(భారత శక్తి):అంగన్వాడీ కార్యకర్తలు ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి చెందకుండా గ్రామాల్లో ఎప్పటికప్పుడు విస్తృత ప్రచారం చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట రమణ సూచించారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమావేశం హాల్లో తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశానుసారం అంగన్వాడి టీచర్లకు హెచ్ఐవి పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన డాక్టర్ వెంకట రమణ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు అందరూ హెచ్ఐవి గురించి పూర్తి విధివిధానాలు తెలుసుకొని అది వ్యాప్తి చెందే మార్గాలను, నివారణ చర్యలను జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేసి హెచ్ఐవి నిరోధించడంలో ప్రధాన భూమిక వహించాలని తెలియజేశారు. అదేవిధంగా హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తుల పట్ల ఆదరణ చూపాలని వారిని వివక్షకు గురి చేయరాదని తెలియజేశారు. హెచ్ఐవి సోకిన వారు ఏ ఆర్ టి మందులు వాడడం ద్వారా వారు తమ జీవిత కాలాన్ని పొడిగించుకోవచ్చునని, అదేవిధంగా వారికి సమాజంలో అందరితో పాటు అన్ని హక్కులు ఉంటాయని తెలియజేశారు. జిల్లా అడిషనల్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా హెచ్ఐవి రక్త పరీక్ష చేయించుకోవాలని ఒకవేళ పాజిటివ్ అని తెలిస్తే ఏ ఆర్ టి మందులు వాడటం ద్వారా పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి సోకకుండా చేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సన జవేరియా, డెమో రాజగోపాల్, సఖి కన్సల్టెంట్ లక్ష్మి, డాప్కో టీం జిల్లా కరీంనగర్ సభ్యులు, అడ్వకేట్ హేమంతా పటేల్, సఖి లీగల్ కౌన్సిలర్ సంధ్యారాణి, డిపిహెచ్ఎన్ఓ విమల, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల భరోసా సర్వే పకడ్బందీగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## -ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించాలి




కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 22(భారత శక్తి):బాల భరోసా కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని, తద్వారా ప్రత్యేక అవసరాలున్న వారిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల భరోసా కార్యక్రమంపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు సంవత్సరాల లోపు గల సుమారు 42 వేల మంది పిల్లల సర్వేను అంగన్వాడీ టీచర్లు, ఆర్.బి.ఎస్.కే సిబ్బంది చేపట్టారని తెలిపారు. 42 అంశాలతో కూడిన ప్రశ్నావళిని పూర్తి చేశారని, అయితే ఈ సర్వేను మరొకసారి సరి చూడాలని తెలిపారు. సర్వే సరిగ్గా చేయకపోతే ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను గుర్తించలేక



పోతామని, తద్వారా వారికి ప్రభుత్వం అందించే వివిధ సేవలకు దూరమవుతారని అన్నారు. ప్రభుత్వం నుంచి బాల భరోసా కార్యక్రమానికి సంబంధించి పూర్తి మార్గదర్శకాలు వచ్చాక ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఆర్ బి ఎస్ కే సిబ్బంది టీం వారీగా సర్వేను పునః పరిశీలించాలని అన్నారు. భవితా కేంద్రాల్లోని ఐఆర్పీలు సైతం ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల వివరాలు సేకరించాలని అన్నారు. అతిగా బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఎన్ ఆర్ సి సెంటర్ కి రిఫర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సాజిత, పిఓ సనా, సిడిపివోలు సబిత, శ్రీమతి, నర్సింగారాణి, సుగుణ, ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# కేటీఆర్ భాష మార్చుకో

## -తెలంగాణ బిడ్డకు అవకాశం వస్తే ఆహ్వానించాలి.

## -యూరియా ఎవరిస్తారో తెలియదా?

## -కేటీఆర్ పై మంత్రి పొన్నం ఆగ్రహం



కరీంనగర్ ప్రతినిధి, ఆగస్టు 21(భారత శక్తి):కేటీఆర్ భాష థర్డ్ క్లాస్ కి మారిపోయి, అవగాహన లేకుండా మాట్లాడుతున్నారనీ, తెలంగాణ బిడ్డ గా రాజ్యాంగంలో అపార అనుభవం ఉండి, పేద గ్రామీణ వ్యవసాయం కుటుంబం నుండి వచ్చి హైకోర్టు , సుప్రీం కోర్టు జడ్జి గా చేసిన వ్యక్తి సుదర్శన్ రెడ్డి గారనీ,నాయకోవిధుడు రాజ్యసభలో కూర్చుంటే రాజ్యాంగం పరిరక్షించబడుతుందనీ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఇండియా కూటమి సుదర్శన్ రెడ్డిను ఎంపిక చేసిందన్నారు.గోడ మీద ఉన్న బి ఆర్ ఎస్ ఈ ఎన్నికల్లో ప్రజలకు వాస్తవాన్ని చూపెట్టే ప్రయత్నం చేయాలన్నారు. బీజేపీ వెంట వెళ్తారా...? తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి గా ఇండియా కూటమి వెంట వస్తారా వారి విజ్ఞత కి వదిలేస్తున్నామన్నారు. మీకు బీజేపీ తో ఉన్న అవగాహన కాంగ్రెస్ పార్టీని ఇలాగే తిడతారా ఎన్డీఏ అభ్యర్థికి ఓటేస్తారో 9వ తేది తెలుస్తుందన్నారు.యూరియా ఎవరు ఇస్తే వారికి ఓటు వేస్తామని కేటీఆర్ చెప్పడం సిగ్గుచేటన్నారు.10 సంవత్సరాలు మంత్రిగా చేసిన ఆయనకు యూరియా ఎవరు ఇస్తారో సోయి లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.యూరియా కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉంటుందనీ, తెలంగాణ కి వివక్ష పూరితంగా ఉద్దేశ్య పూర్వకంగా ప్రభుత్వాన్ని బదనం చేయాలని చేస్తున్నారనీ ఆరోపించారు. తెలంగాణ లో ప్రజా పాలన ప్రభుత్వం ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు,సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డులు పంపిణీ, సన్న వడ్లకు 500 బోనస్ ,60 వేల ఉద్యోగాలు ,9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ,60 వేల ఉద్యోగాలు,గురుకుల మెస్ చార్జీలు పెంచాం,అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి చూసి ఓర్వలేకే బధనం చేసే కుట్ర జరుగుతుందనీ చెప్పారు.బి ఆర్ ఎస్ నాయకులు రైతులను భయబ్రాంతులకు గురి చేస్తు, రాక్షసానందం పొందుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేసారు.తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందనీ చెప్పారు.ఆంధ్రప్రదేశ్ కి అధిక నిధులు ఇస్తే తెలంగాణ కు అన్యాయం జరిగితే బి ఆర్ ఎస్ తాన తందాన అంటుందనీ, తెలంగాణ కు అన్యాయం జరిగితే మన కేంద్ర మంత్రులు పట్టించుకోవడం లేదనీ, మౌనంగా ఉంటున్నారని ఆరోపించారు. ఎవరు లేకున్న చెప్పులు లైన్ లో పెట్టీ బధనం చేయాలని చూస్తు, రాక్షసానందం పొందుతున్నారాని ఆగ్రహం వ్యక్తం చేసారు.

# రైతులు కాళ్లు మొక్కే దుస్థితి కాంగ్రెస్ పాలనలోనే:బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్



గుమ్మడిదల, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 21:రైతులు కాళ్లు మొక్కే పరిస్థితి కాంగ్రెస్ పాలనలోనే రావడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటని బిఆర్ఎస్ నేత చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో విలేకరులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పాలనలో రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచిందని అన్నారు.

ఇప్పుడు కాంగ్రెస్ దుర్మార్గ పాలనలో యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ వర్షంలో చెప్పులను లైన్‌లో ఉంచి గంటల తరబడి నిలబడినా కూడా యూరియా అందక రైతులు బాధపడుతున్నారని ఆయన తెలిపారు. ఇలాంటి పరిస్థితి రావడం రాష్ట్రానికి సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు యూరియా అందించే ప్రత్యేక చర్యలు చేపట్టాలని, లేకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసనలు ఉంటాయని హెచ్చరించారు.

సమావేశంలో దేవేందర్ రెడ్డి, సదానంద రెడ్డి, సత్యనారాయణ, స్టార్ సంజీవరెడ్డి, సుధాకర్ రెడ్డి,సూర్యనారాయణ,శ్రీనివాస్ రెడ్డి , జయపాల్ రెడ్డి, కరుణాకర్ గౌడ్, శివ, రమేష్, పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలి : సి పీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 21: కామారెడ్డి జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ ప్రారంభాని కంటే ముందే జిల్లాలో రైతులు సాగు చేస్తున్న సాగు విస్తీర్ణంపై అంచనా వేసి సకాలంలో రైతులకు యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయయ్యాని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలు,ఎమ్మెల్యేలు అట్లాగే బిజెపికి చెందిన భారతీయ కిసాన్ సంగ్ నాయకత్వం రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం బిజెపి అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. జిల్లా అధికార యంత్రాంగం సైతం రైతులకు సరిపడా యూరియా నిల్వలపై ఎప్పటికప్పుడు సమీక్షించి సమస్యను పరిష్కరించడంలో చొరవ చూపించాలని సాగుకు సరిపడా యూరియాను రైతులకు అందిస్తే రోడ్ల పైకి ఎందుకు వస్తారని ప్రశ్నించారు. వర్షాకాల ప్రారంభంలోనే వ్యవసాయ శాఖ అధికారులు విస్తీర్ణంపై అంచనా వేసి ప్రభుత్వానికి పంపారా? పంపిన ప్రతిపాదనలకు అనుగుణంగా ప్రభుత్వం యూరియాను జిల్లాకు కేటాయించిందా? ప్రభుత్వం యూరియాను జిల్లాకు సరిపడినంత పంపించినా జిల్లా అధికార యంత్రాంగం రైతులకు పంపిణీ చేయడంలో విఫలమయిందా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.యూరియాను వారం రోజుల్లో రాష్ట్రానికి పంపిస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్టుగా రాష్ట్రమంత్రులు చెబుతున్నారు. పంటకు అనువైన సమయంలో మందులు వేయకుండా సమయం దాటాక యూరియా వస్తే రైతులకు ఏమి ఉపయోగం ఉంటుందని అన్నారు.

యూరియాను పి ఎ సి ఎస్ ల ద్వారా కాకుండా ప్రైవేట్ దుకాణాల ద్వారా అమ్మకాలు జరుపుతున్నారని, గోదాములలో యూరియా ఉన్నప్పటికీ కృత్రిమ కొరత సృష్టించి రైతులను దోపిడీ చేసే విధానాలకు పాల్పడుతున్నారని, మన రాష్టానికి సంబంధించిన ఎరువులు బిజెపి పాలిత రాష్టాలకు అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయనీ ఆరోపణలపై జిల్లా కలెక్టర్ పూర్తి విచారణ చేపట్టి లోపాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అర్హులైన రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చుట్టూ యూరియా కోసం రోజుల తరబడి తిరుగుతున్నారని, సమయానికి యూరియాను అందించకపోవడం వల్ల పంటలు పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన, పట్టాదారు పాసు పుస్తకం ఉన్న ప్రతి రైతుకు సాగుకు అనుగుణంగా యూరియాను పంపిణి చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు చేపట్టాలని లేని పక్షంలో రైతులను కలుపుకొని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతి రామ్ నాయక్ కొత్త నర్సింలు ముధం అరుణ్ సత్యం శ్రీహరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ వైదిక పీఠం వేద పాఠశాల టేక్రియాల్ లో కామారెడ్డి జిల్లా దూప దీప నైవేద్య సమావేశం



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 21: కామారెడ్డి జిల్లా దూప దీప నైవేద్య సమావేశం.శ్రీ రామకృష్ణ వైదిక పీఠం వేద పాఠశాల టేక్రియాల్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి మడ పతి సంగమేశ్వర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.

ఆయన మాట్లాడుతూ, మేము తీర్మానం చేసిన పత్రాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ కృష్ణమాచారి,రమేష్ మహారాజ్ ,మహేష్, కు అడందజేయడం జరిగింది. కామారెడ్డి జిల్లా దూప దీప సంఘం (బాడీ )కార్యవర్గాన్ని రద్దు చేయాలని నిర్ణయంచడమైనది.

సమావేశంలో పాల్గొన్న పలు మండలాలు కామారెడ్డి, మాచారెడ్డి, దోమకొండ, బిబి పేట్.మ, లింగం పేట్, తాడ్వాయి, సదాశివ నగర్, గాందారి, నాగిరెడ్డిపేట్, ఎల్లారెడ్డి, రామారెడ్డి, రాజాంపేట్,బిక్ నూర్, పాల్వంచ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఐటీ 2.0 - అడ్వాన్స్‌డ్ పోస్టల్ టెక్నాలజీ (ఏపీటీ) ప్రారంభం







విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 21:డిజిటల్ ఇండియా వైపు ఇండియా పోస్ట్ ప్రయాణంలో ఒక మైలురాయి 20 ఆగస్టు, 2025 %-% "ఆంధ్ర ప్రదేశ్ పోస్టల్ సర్కిల్"ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి దార్శనికత, కేంద్ర సమాచార మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖా మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా గారి మార్గదర్శకత్వంలో, తపాలా శాఖ (%Department of Posts - DoP%) ఐటీ 2.0 - అడ్వాన్స్‌డ్ పోస్టల్ టెక్నాలజీ (ఏపీటీ)ని విజయవంతంగా ప్రారంభించింది. ఈ అద్భుతమైన డిజిటల్ అప్‌గ్రేడ్, తపాలా శాఖ ఆధునికీకరణలో ఒక విప్లవాత్మకమైన అడుగు. ఇది 1.65 లక్షల పోస్ట్ ఆఫీసులనూ, భారత ప్రభుత్వ 'డిజిటల్ ఇండియా' మరియు 'మేక్ ఇన్ ఇండియా' విజన్‌లతో అనుసంధానం చేస్తుంది. ఐటీ 2.0 దేశంలోని ప్రతి మూలకు వేగవంతమైన, మరింత విశ్వసనీయమైన, మరియు ప్రజల-కేంద్రీకృత తపాలా మరియు ఆర్థిక సేవలను అందిస్తుంది. ఇది ఇండియా పోస్ట్ యొక్క సమ్మిళిత మరియు అద్భుతమైన సేవల పట్ల ఉన్న నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.ఐటీ ఆధునికీకరణ ప్రాజెక్ట్ 1.0 విజయానికి కొనసాగింపుగా, కొత్తగా ప్రారంభించిన అడ్వాన్స్‌డ్ పోస్టల్ టెక్నాలజీ (ఏపీటీ) ప్లాట్‌ఫామ్ మైక్రోసర్వీసెస్ ఆధారిత అప్లికేషన్‌ను పరిచయం చేసింది. ఇది వేగవంతమైన, మరింత విశ్వసనీయమైన, మరియు సులభంగా ఉపయోగించగల ప్రజల-కేంద్రీకృత సేవలను అందిస్తుంది. సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ పోస్టల్ టెక్నాలజీ (%జజ్బూ%) స్వదేశీంగా రూపకల్పన చేసి, అభివృద్ధి చేసిన ఈ అప్లికేషన్ భారత ప్రభుత్వ మేఘ్?రాజ్? 2.0 క్లౌడ్ ప్లాట్‌ఫామ్?పై హోస్ట్ చేయబడింది. దీనికి బీఎస్ఎన్ఎల్ దేశవ్యాప్త కనెక్టివిటీ తోడ్పాటును అందిస్తుంది.కేంద్ర మంత్రి శ్రీ సింధియా మాట్లాడుతూ, "ఏపీటీ ఇండియా పోస్ట్‌ను ప్రపంచ స్థాయి పబ్లిక్ లాజిస్టిక్స్ సంస్థగా మారుస్తుంది. గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీ ముందుండి నడిపిస్తున్న ఈ ప్రయత్నం, ఆత్మనిర్భర్ భారత్ శక్తికి నిదర్శనం. ఇది పటిష్టమైన, స్వావలంబన గల డిజిటల్ ఇండియాకు మార్గం సుగమం చేస్తుంది."

మైక్రో-సర్వీసెస్, ఓపెన్ %ఙూ×% ఆధారిత నిర్మాణం: ఇది సేవలను సులభంగా అనుసంధానిస్తుంది.ఒకే, ఏకీకృత యూజర్ ఇంటర్‌ఫేస్: వినియోగదారులకు ఒకే చోట అన్ని సేవలు లభిస్తాయి.క్లౌడ్-రెడీ డిప్లాయ్మెంట్: క్లౌడ్ ఆధారిత వ్యవస్థ వల్ల సేవలు ఎప్పుడూ అందుబాటులో ఉంటాయి.ఎండ్-టు-ఎండ్ డిజిటల్ పరిష్కారం: బుకింగ్ నుండి డెలివరీ వరకు సేవలు పూర్తిగా డిజిటల్‌గా ఉంటాయి.నెక్స్ట్-జెన్ ఫంక్షనాలిటీ: క్యూఆర్-కోడ్ చెల్లింపులు, ఓటీపీ ఆధారిత డెలివరీ వంటి అధునాతన ఫీచర్లు ఇందులో ఉన్నాయి.ఓపెన్ నెట్‌వర్క్ సిస్టమ్ గ్రామీణ ప్రాంతాల్లో కూడా నమ్మకమైన కనెక్టివిటీని ఇది నిర్ధారిస్తుంది.10 అంకెల ఆల్ఫాన్యూమరిక్ డిజిపిన్: డెలివరీ కచ్చితత్వాన్ని పెంచుతుంది.మెరుగైన రిపోర్టింగ్ మరియు విశ్లేషణలు: పనితీరును మెరుగుపరచడానికి వీలవుతుంది.ఈ రోల్ అవుట్ ఒక ప్రణాళికాబద్ధమైన విధానంలో అమలు చేయబడింది. మొదట మే-జూన్ 2025లో కర్ణాటక పోస్టల్ సర్కిల్‌లో విజయవంతమైన పైలట్ ప్రాజెక్ట్ నిర్వహించారు. దాని నుండి లభించిన అనుభవాలతో వ్యవస్థను, వ్యూహాన్ని మెరుగుపరిచారు. ఆ తర్వాత, "ఆంధ్ర ప్రదేశ్"లో 08.07.2025 నుండి 22.07.2025 వరకు రెండు దశలలో అమలు చేశారు.

ఈ విస్తరణ ఆగస్టు 4, 2025న దేశంలోని మొత్తం 23 పోస్టల్ సర్కిల్స్‌లో పూర్తయింది. ఈరోజు, 1.70 లక్షలకు పైగా కార్యాలయాలు, పోస్ట్ ఆఫీసులు, మెయిల్ ఆఫీసులు, మరియు పరిపాలనా యూనిట్లు ఏపీటీ లో లైవ్?లోకి వచ్చాయి.సాంకేతిక పరివర్తన విజయం ఉద్యోగులపై ఆధారపడి ఉంటుందని గుర్తించి, ఇండియా పోస్ట్ 4.6 లక్షల మంది ఉద్యోగులకు "ట్రైన్ - రీట్రైన్ - రీఫ్రెష్" అనే సూత్రం కింద శిక్షణ ఇచ్చింది. శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు, యూజర్ ఛాంపియన్లు ఉపయోగించి ఎండ్-యూజర్లకు ఈ శిక్షణ ఇచ్చారు. దీనివల్ల ప్రతి స్థాయిలోనూ సేవలను సులభంగా అందించి, వ్యవస్థను సజావుగా స్వీకరించగలిగారు.ఒకే రోజులో 32 లక్షలకు పైగా బుకింగ్‌లు, 37 లక్షలకు పైగా డెలివరీలను విజయవంతంగా నిర్వహించి ఈ వ్యవస్థ ఇప్పటికే దాని సామర్థ్యాన్ని ప్రదర్శించి స్కేలబిలిటీని నిరూపించుకుంది.ఐటీ 2.0 పూర్తవడంతో, ఇండియా పోస్ట్ తన విశ్వసనీయమైన వారసత్వాన్ని మరియు అపారమైన విస్తరణను కొనసాగిస్తూనే, ఒక ఆధునిక, సాంకేతికత-ఆధారిత సేవా ప్రదాతగా తన స్థానాన్ని పునరుద్ఘాటిస్తోంది. ఏపీటీ విజయం ఇండియా పోస్ట్ ఉద్యోగుల అంకితభావానికి, గ్రామీణ-పట్టణ డిజిటల్ అంతరాన్ని తగ్గించడానికి, ఆర్థిక సమ్మిళితత్వాన్ని ప్రోత్సహించడానికి మరియు ప్రతి పౌరుడికి ప్రపంచ స్థాయి సేవలను అందించడానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 21: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.గురువారం ఐడిఓసి లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 11 818 ఇందిరమ్మ గృహాలు మంజూరు కాగా వాటిలో 5909 గృహాలకు మార్కింగ్ ఇచ్చి ప్రారంభించడం జరిగిందని, 2660 గృహాలు బేస్మెంట్ లెవల్ వరకు, 283 ఇండ్లు రూమ్ లెవెల్ వరకు, 107 ఇండ్లు స్లాబ్ లెవల్ వరకు నిర్మాణం పూర్తయ్యాయని అన్నారు. అదేవిధంగా 100% పూర్తయిన ఇళ్ల నిర్మాణాలను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. తప్పుగా నమోదైన లబ్ధిదారుల ఆధార్ కార్డుల సవరన త్వరగా చేయించాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యను త్వరగా పరిశీలించాలని అన్నారు.వర్షాలు తగ్గుముఖం పట్టినందున అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇందిరమ్మ లబ్ధిదారులతో మాట్లాడి ఇంకా ప్రారంభించని ఇళ్లకు వెంటనే మార్కౌట్ చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వివిధ నిర్మాణ దశలలో ఉన్న ఇండ్లను త్వరితగతిన నిర్మించుకునేలా లబ్ధిదారులను మోటివేట్ చేయాలని, ఇంటి నిర్మాణానికి ఇసుక ఇతర మెటీరియల్ కొరత రాకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆస్పత్రులు తదితర అన్ని ప్రభుత్వ ఆస్తుల సంబంధించిన భవనాలపై సోలార్ విద్యుత్ సిస్టం ఏర్పాటు చేయుటకు క్షేత్రస్థాయిలో స్వీకరించిన డాటాను ఆయా కార్యాలయం విద్యుత్ మీటర్లను సరిచూసుకొని రేపట్లోగా ఒక జాబితా తయారు చేసి ఆన్లైన్లో పొందుపరచాలని రెడ్కో ఉమ్మడి జిల్లా మేనేజర్ రమణను ఆదేశించారు. జిల్లాలో గల మూడు అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలలో అధికంగా ప్రవేశాలు జరిగేలా అధికారులు సంయుక్తంగా పనిచేయాలని సూచించారు. గ్రామాలు మండలాల వారిగా అర్హులైన వారి జాబితాను సేకరించి, వారిని మొబ్బులైజ్ చేసి ఏటీసీ కేంద్రాల అదునాతన కోర్సులను చదువుకోవడం ద్వారా త్వరగా వచ్చే ఉద్యోగ అవకాశాలను వివరించి గ్రామాల వారిగా ఇచ్చిన టార్గెట్ ప్రకారం క్షేత్రస్థాయిలో పంచాయితీ సిబ్బంది ఏటీసీ కేంద్రాల్లో యువత చేరేల చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి మురళిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, డిపిఓ మురళి, పీడీ హౌసింగ్ విజయపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 497 కోట్లతో పాలేరు నియోజకవర్గ పరిధిలో విద్యా శాఖ ఇన్ ఫ్రా అభివృద్ధికి చర్యలు: మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## -సైకిళ్ల పంపిణీతో ఆడపిల్లల డ్రాప్ ఔట్ తగ్గాలి

## -ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు కృషి

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), ఆగస్టు 21:497 కోట్లతో పాలేరు నియోజకవర్గ పరిధిలో విద్యా శాఖ ఇన్ ఫ్రా అభివృద్ధికి చర్యలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రివర్యులు, గురువారం తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో పర్యటించి పిండిప్రోలు, బోదులబండ జెడ్పీ.హెచ్.ఎస్. పాఠశాల విద్యార్థినులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేసారు. పిండిప్రోలు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం పాలేరు నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో 8 నుంచి 10వ తరగతి చదివే బాలికలకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ద్వారా సైకిల్స్ పంపిణీ చేశామని, ప్రస్తుత సంవత్సరం కొత్తగా 8వ తరగతి వచ్చిన బాలికలకు సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు.గురువారం తిరుమలాయపాలెం మండలంలో 92, నేలకొండపల్లి మండలంలో 81 సైకిళ్లను విద్యార్థినులకు అందిస్తున్నామని అన్నారు. పేదల పిల్లలు ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం విస్మరించిన విద్యా శాఖకు ప్రజా ప్రభుత్వం అత్యధికంగా ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. గడిచిన 19 నెలల కాలంలో పాలేరు నియోజకవర్గంలో 497 కోట్ల రూపాయలు విద్యా రంగంలో ఇన్ ఫ్రా అభివృద్ధి కోసం మంజూరు చేయడం జరిగిందని అన్నారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం, తిరుమలాయపాలెంలో ఐటిఐ కేంద్రం, హాస్టల్, కూసుమంచి జూనియర్ కళాశాల మంజూరు చేసామని, పనులు పురోగతిలో ఉన్నాయని మంత్రి తెలిపారు. పేద విద్యార్థులకు మంచి ఆహారం అందించాలని గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డ్రాప్ ఔట్ లేకుండా చూడాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు కృషి చేయాలని మంత్రి కోరారు.తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం పడుతున్న కష్టాన్ని గుర్తించి, వారి ఆశలు నెరవేర్చేలా పిల్లలు బాగా చదువుకోవాలని, ఉజ్వల భవిష్యత్తు విద్యార్థులకు ఉండాలని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆడపిల్లలు పాఠశాలలు దూరంగా ఉండటం వల్ల చదువు మానకూడదు అనే మంచి ఉద్దేశంతో పి.ఎస్.ఆర్. ట్రస్టు ద్వారా మంత్రివర్యులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత తరగతులు చదివే బాలికలకు సైకిల్ పంపిణీ చేస్తున్నారని తెలిపారు. 8వ తరగతి నుంచి డ్రాప్ ఔట్స్ పెరుగుతాయని శాస్త్రీయంగా తెలిసిందని, ప్రయాణ భారం దృష్ట్యా బాలికలు చదువుకు దూరం కావద్దని భావించిన మంత్రి 8వ తరగతి చదివే బాలికలకు సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని, సైకిళ్లను బాలికలు సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పాఠశాలల్లో 14 మంది ఉపాధ్యాయులు ఉన్నారని, ఇక్కడ విద్యార్థుల సంఖ్యను 250 కు పెంచేలా పని చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల ప్రారంభించిన మొదటి రోజే విద్యార్థులకు ఏకరూప దస్తులు, వర్క్ బుక్స్, టెక్ట్ బుక్స్ పంపిణీ చేశామని అన్నారు. విద్యార్థులకు రెండవ జత ఏక రూప దుస్తులు పంపిణీ పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ వాడటం ద్వారా విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు అందించాలని అన్నారు.పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిచెన్ షెడ్ ను మంత్రి పరిశీలించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతతో అందించాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల పట్ల ప్రోత్సాహం ఇవ్వాలన్నారు.నేలకొండపల్లి మండలానికి చెందిన 25 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు బోదులబండ లో జరిగిన కార్యక్రమంలో చెక్కులను అందజేశారు. జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంత్రి మొక్క నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి నాగ పద్మజ, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, డిసిసిబి డైరక్టర్ బొర్రా రాజశేఖర్, తహశీల్దార్లు విల్సన్, వెంకటేశ్వర్లు, ఎంపిడివో లు సిలార్ సాహెబ్, ఎర్రయ్య, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, నిర్మల, జిసిడీఓ తులసి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## వేధుమా డిజైన్ హౌస్ %-% మీ కలల ఇంటికి నమ్మకమైన డిజైన్




ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగష్టు21:2022లో ప్రారంభమైన "వేధుమ డిజైన్ హౌస్" హన్మకొండలో విశ్వసనీయమైన ఇంటీరియర్, కన్‌స్ట్రక్షన్ డిజైన్ సంస్థగా పేరు తెచ్చుకుంది అని ఈ సంస్థను మోరా రావలి (ఇంటీరియర్ డిజైనర్), ఇంజి. కార్తిక్ ఒరుగంటి (స్ట్రక్చరల్ ఇంజనీర్) స్థాపించారు.గురువారం హనుమకొండ లోని గోకుల్ నగర్ లో కార్యాలయం ప్రారంభించామని అనుభవం, క్రియేటివిటీతో కస్టమర్ల కలలను సాకారం చేసే పనిలో ఉన్నామని ఈ అవకాశం ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. 3 డి ఇంటీరియర్ డిజైన్స్,కన్‌స్ట్రక్షన్ డ్రాయింగ్స్, స్ట్రక్చర్ డ్రాయింగ్స్, 360ళీ రియల్‌టైమ్ ఇమేజ్‌ల సేవలు అందిస్తామన్నారు.కస్టమర్ల కలల గృహాలను నాణ్యతతో, ఆధునికతతో నిర్మించడమే మా లక్ష్యం అని అన్నారు.

## సైదాబాద్ అబ్జర్వేషన్ హోమ్ విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి సీతక్క

సైదాబాద్,హైదరాబాద్, తేదీ:ఆగస్టు 21, భారత శక్తి ప్రతినిధి.

సైదాబాద్ అబ్జర్వేషన్ హోమ్ లో విద్యార్థులతో భోజనం చేసి వారితో సమీపంగా మాట్లాడిన మంత్రి సీతక్క.





అబ్జర్వేషన్ హోమ్ పిల్లలకు ఒక్కొక్కటిగా అన్ని సౌకర్యాలు సమకూరుస్తున్నాం అని మంత్రి తెలిపారు.

రాష్ట్రంలో కొత్తగా 5 అబ్జర్వేషన్ హోమ్ లు మంజూరైనట్లు చెప్పారు.కోటి 25 లక్షల రూపాయలతో మరొక అబ్జర్వేషన్ హోమ్ కూడా ఇక్కడ మంజూరైనట్లు వెల్లడించారు.

ఇక్కడ ఉన్న పిల్లలకు శిక్షలా కాకుండా, మంచి శిక్షణ అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

అవసరాల మేరకు జువైనల్ హోమ్ లో కొత్త సిబ్బందిని నియమిస్తున్నట్లు తెలిపారు.

ఏర్పాటు చేసిన లైబ్రరీని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.

లైబ్రరీలో 700 పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు వివరించారు.అబ్జర్వేషన్ హోమ్ లో ఉన్నామని బాధపడవద్దు. పుస్తకాలు చదివి సమాజంలో బాధ్యతగా జీవించాలి అని మంత్రి సీతక్క విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చారు.

# పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలి: మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**-39 కోట్లతో సుబ్లేడు గ్రామానికి కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు**

**-అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**-భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల శాశ్వత పరిష్కారం**





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి), ఆగష్టు 21:పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.సుబ్లేడు గ్రామంలో 4 కోట్ల 50 లక్షలతో పాలేరు నుండి మరిపెడ రోడ్డు స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులకు, సుబ్లేడు నుండి ఇస్లావత్ తండ వరకు 2 కోట్ల 18 లక్షలతో నిర్మించ నున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, సుబ్లేడు నుండి మాకుల తండా వరకు 5 కోట్ల 25 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, పిండిప్రోలు గ్రామంలో పిండిప్రోలు నుండి కేశవాపురం వరకు 3 కోట్ల 15 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, పిండిప్రోలు మన్నెగూడెం వరకు 8 కోట్ల రూపాయలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సుబ్లేడు గ్రామానికి కనెక్టివిటీ పెంచేందుకు ప్రజా ప్రభుత్వంలో 39 కోట్లతో పలు రోడ్లు మంజూరు చేశామని అన్నారు. నేడు 12 కోట్ల రూపాయలతో కల్వర్ట్, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. పాలేరు మరిపెడ రోడ్డుకు 16 కోట్లు, సైడ్ డ్రైయిన్లు కోటి 30 లక్షల, జడ్పిహెచ్‌ఎస్ హస్టల్ భవన నిర్మాణానికి రెండు కోట్ల 70 లక్షల రూపాయలు, దమ్మాయిగూడెం నుంచి కాకరవాయి రోడ్డు 2.5 కోట్ల వంటి పలు అభివృద్ధి పనులు మంజూరు చేశామని అన్నారు.రాష్ట్రంలోనే ప్రతి మారుమూల గ్రామంలో అభివృద్ధి పనులు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన మంచి కార్యక్రమాలను బేషజాలకు పోకుండా కొనసాగిస్తున్నామని, అదనంగా మహిళలకు భారం తగ్గించేలా ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.రైతన్నలకు గతంలో 10 వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తే, ప్రజా ప్రభుత్వం 12 వేలకు పెంచి వానాకాలం పంటకు 9 రోజులలో 9 వేల కోట్లు రైతుల ఖాతాలలో జమ చేసామని అన్నారు. ఉగాది నుంచి పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 7 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల మంది కుటుంబ సభ్యులను చేర్చడం జరిగిందని అన్నారు.అర్హులైన పేదలందరికీ దశల భారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం బిల్లులు చెల్లిస్తున్నామని అన్నారు. వసతి గృహాలలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని, అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నామని అన్నారు.భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేసే ప్రభుత్వానికి ప్రజల సంపూర్ణ మద్దతు ఉండాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 12 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నేడు సుబ్లేడు గ్రామం లో మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. వర్షాలు కూడా కొంత తగ్గు ముఖం పట్టినందున అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చూసి రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిసిసిబి అధ్యక్షులు నరేష్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శివ రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయిన మోస్ట్ వాంటెడ్ మావోయిస్టులు..

**- లొంగిపోయిన వారిలో సీనియర్ సీపీఐ మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యురాలు, డీకే ఎస్‌జెడ్‌సి, ఏసీఎం..**

**- ఇది తెలంగాణ పోలీసుల వ్యూహ రచనకు తార్కాణమని పోలీసుల వెల్లడి..**

**- "ఆయుధాలు వదిలిపెట్టి.. అజ్ఞాతవాసాన్ని విడిచిపెట్టి.. ప్రజా జీవితంలో ప్రధాన ప్రవాహంలో చేరండి" అని పిలుపునిస్తున్న తెలంగాణ పోలీసులు..**

హైదరాబాద్, ఆగష్టు 21 : భారత శక్తి..

సుమారు 40 ఏళ్లుగా విప్లవోద్యమంలో చురుకుగా ఉన్న సీపీఐ మావోయిస్టు రాష్ట్ర కమిటీ సీనియర్ అండర్‌గ్రౌండ్ సభ్యురాలు కాకర్ల సునీత అలియాస్ బద్రి అలియాస్ లక్ష్మి అలియాస్ గురుస్మృతి అలియాస్ సరోజ, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కమిటీకి చెందిన ఏసీఎం చెన్నూరి హరీష్ అలియాస్ రమణలు జనజీవన స్రవంతిలో కలిసిపోయారు..

సీనియర్ మావోయిస్టు నాయకులు లొంగిపోవడంతో పోలీసుల వ్యూహాలకు దక్కిన విజయంగా చూడొచ్చు.. సీనియర్ మావోయిస్టు నాయకురాలు కాకర్ల సునీత డీకే ఎస్‌జెడ్‌సి రాష్ట్ర కమిటీ సభ్యురాలు.. రీజినల్ పొలిటికల్ స్కూల్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ కమిటీ సభ్యురాలు కూడా.. ఇక ఆమెతో పాటు చెన్నూరి హరీష్ అనే వ్యక్తి తెలంగాణ రాష్ట్ర కమిటీకి చెందిన ఏరియా కమిటీ సభ్యుడు.. వీరిరువురూ పోలీసులకు లొంగిపోయారు..

ఈ సందర్భంగా తెలంగాణ పోలీసులు ఒక విజ్ఞప్తి చేస్తున్నారు.. తెలంగాణకు చెందిన మావోయిస్టులు తమ గ్రామాలకు తిరిగి వచ్చి, రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు.. సీపీఐ మావోయిస్టు ఉద్యమం నుంచి బయటకు వచ్చి ప్రధాన ప్రవాహంలోకి చేరే ప్రతి ఒక్కరికీ తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పునరావాస పథకాల ప్రయోజనాలు అందించబడతాయని తెలిపారు..

లొంగిపోయిన మావోయిస్టుల వివరాలు ఇలా ఉన్నాయి :

కాకర్ల సునీత.. వయసు: 62 సంవత్సరాలు, కులం: బ్రాహ్మణ, స్వస్థలం వనస్థలిపురం, హైదరాబాద్.. 1985లో రాజమండ్రి ఆర్‌ఎస్‌యూ అంటే ర్యాడికల్ స్టూడెంట్స్ యూనియన్ ప్రభావంతో విప్లవోద్యమంలో చేరారు. 1986 జనవరి నుంచి సీపీఐ (ఎంఎల్) పీపుల్స్ వార్‌లో అండర్‌గ్రౌండ్‌గా పనిచేశారు. 1986లో సహచరుడు టి.ఎల్.ఎన్. చలంను వివాహం చేసుకున్నారు. విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో పనిచేసి, తర్వాత నల్లమల అడవుల్లో 1992%-%2001 మధ్య ఉన్నారు.

వెలిగొండ, భైరవకొండ ఎన్‌కౌంటర్లలో పాల్గొన్నారు. 2001లో డివిజనల్ కమిటీ మెంబర్ గా పదోన్నతి పొందారు. ఆ తరువాత ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతంలో పనిచేసి, 2006 నుంచి దండకారణ్యంలో సేవలందించారు. 2014లో కూటుల్ ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్నారు.05-06-2025న అన్నపురం నేషనల్ పార్క్ ఎన్‌కౌంటర్‌లో పాల్గొని, తన భర్త చలం మరణించగా, ఆమె తప్పించుకున్నారు. పార్టీ ఐడియాలజీ వ్యాప్తి, వ్యూహ రచన, "క్రాంతి" వంటి పత్రికల ప్రచురణలో కీలక పాత్ర పోషించారు.ఇక



రెండవ వ్యక్తి చెన్నూరి హరీష్.. వయసు: 35 సంవత్సరాలు, కులం: బీసీ (పద్మశాలి), స్వస్థలం: రంగయ్యపల్లి, భూపాలపల్లి జిల్లా.. 2006లో మావోయిస్టు సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడయ్యాడు. 2019లో జైలులో ఉండగా టీపీఎఫ్ నాయకుడు మంచు రమేష్ పరిచయమయ్యాడు. 2020లో మళ్లీ పార్టీలో చేరి, బాడే చొక్కారావు బృందంలో పని చేశాడు. మంగి %-% ఇంద్రవెల్లి ఏరియా దళంలో సభ్యత్వం పొంది, 2021లో పార్టీ మెంబర్ అయ్యాడు. 2022 డిసెంబర్ 23న టేకమెట్ట ఎన్‌కౌంటర్‌లో పాల్గొనగా కాలికి గాయం అయ్యింది.

2023%-%2024 మధ్య నేషనల్ పార్క్ ఏరియా కమిటీ టైలరింగ్ టీమ్‌లో పనిచేశాడు. 2024లో ఏసీఎంగా పదోన్నతి పొందాడు. 07-06-2025న ఇర్పగుట్ట ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్నాడు.

ఈ సందర్భంగా తెలంగాణ పోలీసులు ఒక పిలుపునిచ్చారు.. మావోయిస్టులు ఆయుధాలు వదిలిపెట్టి, అండర్‌గ్రౌండ్ జీవితం విడిచి, ప్రధాన ప్రవాహంలోకి రావాలి. ప్రభుత్వం పునరావాస పథకాల ద్వారా వారికి సహాయం చేస్తుంది. సమాజంలో యువత చైతన్యం పెరిగి, మావోయిస్టు పార్టీలో కొత్త నియామకాలు దాదాపు ఆగిపోయాయి.

మావోయిజం అనేది పాతకాలపు సిద్ధాంతం :

నేటి ప్రపంచంలో మావోయిజం పాతబడ్డ సిద్ధాంతంగా మారింది. ప్రజలు హింసను ప్రోత్సహించే సిద్ధాంతాన్ని తిరస్కరించారు. అనేక దేశాల్లో మావోయిజం అంతరించిపోయింది.

"ఆయుధాలు వదిలిపెట్టి.. అజ్ఞాతవాసాన్ని విడిచిపెట్టి.. ప్రజా జీవితంలో ప్రధాన ప్రవాహంలో చేరండి" అని తెలంగాణ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నీళ్లతో నిండిన కూకట్‌పల్లి నల్లచెరువు

## అభివృద్ధి పనులను పరిశీలించిన హైడ్రా కమిషనర్

## అహ్లాదకరవాతావరణంలో సేదదీరుతున్న స్థానికులు

హైదరాబాద్, ఆగస్టు 21: భారత శక్తి

కూకట్‌పల్లి నల్ల చెరువు వర్షపు నీటితో నిండింది. మంచి నీటితో ఆహ్లాదకరంగా మారింది. ఒకప్పుడు ఎలా ఉండేది. నేడు ఎలా అభివృద్ధి చెందింది అనేది చూడాలనుకుంటే కూకట్‌పల్లి నల్లచెరువును సందర్శించాల్సిందే. నిర్మాణ వ్యర్థాలతో నిండి.. మురికి కూపంగా మారి.. ఆఖరుకు చెరువు ఆనవాళ్లనే కోల్పోయిన దశ నుంచి.. నేడు సరికొత్త జలాశయంగా మారింది. కబ్జాల చెర నుంచి బయటపడింది. మురుగును వదిలించుకుంది. పేరుకుపోయిన చెత్తను తొలగించుకుంది. కేవలం నాలుగు నెలల్లో చెరువు రూపురేఖలు మారిపోయాయి. ఇటీవల కురిసిన వర్షాలకు నిండుకుండలా కనిపిస్తోంది. అక్కడ నివాసం ఉన్న వాళ్లే అచ్చెరవొందేలా కూకట్‌పల్లి నల్ల చెరువు తయారయ్యింది. బోటు షికారుకు చిరునామా అయ్యింది. ఎన్ని ప్రయాశలో.. ఎన్ని ఎదురు దెబ్బలో.. మరెన్ని విమర్శలో.. వీటన్నిటినీ తట్టుకుని పని చేసిన హైడ్రా కష్టానికి ఫలితమైంది. హైడ్రా పని తనానికి నిదర్శనంగా నిలిచింది. చెరువు అభివృద్ధిపట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గొలుసుకట్టు చెరువులతో వరదను నివారించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేస్తున్న హైడ్రా సిబ్బందిలో ఆత్మవిశ్వాశాన్ని నింపింది. గురువారం నల్ల చెరువును హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు సందర్శించి అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.

లి చెరువు విస్తీర్ణం దాదాపు రెట్టింపయ్యింది...

కూకట్‌పల్లి నల్ల చెరువు ఆక్రమణలతో కుంచించుకుపోయి 16 ఎకరాలుగా మిగిలిపోయింది. రెవెన్యూ, గ్రామ రికార్డులు, చెరువుకు సంబంధించిన సమాచారంతో ఆక్రమణలను తొలగించే పనిని హైడ్రా చేపట్టింది. చెరువలోకి జరిగి ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన 16 వ్యాపార షెడ్డులను హైడ్రా తొలగించింది. చెరువులో పోసిన నిర్మాణ వ్యర్థాలతో పాటు దశాబ్దాలుగా పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగించడమే కాకుండా.. 4 మీటర్ల లోతు మట్టిని కూడా తొలగించింది. అప్పుడు కాని దుర్గంధం దూరమవ్వలేదు. ఇప్పుడు చెరువు విస్తీర్ణం దాదాపు రెట్టింపు అయ్యింది. కేవలం 4 నెలల్లో 28 ఎకరాల మేర చెరువు తయారయ్యిందని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు తెలిపారు. ఇంతలో వర్షాకాలం.. ఒకటి రెండు వర్షాలకే చెరువు నిండింది. ఈ చెరువు నిర్మాణంలో అన్ని శాఖల సహకారం ఉంది. స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్లు.. ఇలా అన్ని పార్టీలకు చెందిన వారు కూడా సహకరించారు.

లి నివాసాలను వరద ముంచెత్తకుండా..

కూకట్‌పల్లి నల్ల చెరువు చుట్టూ నివాస ప్రాంతాలున్నాయి. వర్షం పడితే .. చెరువులోకి వెళ్లడానికి దారి లేక వరదంతా నివాస ప్రాంతాలను ముంచెత్తేది. ఇప్పుడు నల్ల చెరువులోకి 7 ఇన్‌లెట్ల ద్వారా చేరుతోంది. చెరువు నిండితే సులభంగా వెళ్లేందుకు గతంలో ఉన్న ఔట్‌లెట్‌ను అభివృద్ధి చేయడమే కాకుండా మరొకటి నిర్మిస్తున్నామని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు చెప్పారు. మురుగు నీరు కలవకుండా జాగ్రత్తలు తీసుకున్నాం. చెరువులో జీవ వైవిధ్యం ఉండేలా ఐల్యాండ్స్ నిర్మించాం. కనుమరుగౌతుంది అనుకుంటే.. బోటు షికారు జోరుగా సాగుతోంది. భూగర్భ జలాలు పెరిగాయి. బోర్లు జీవం పోసుకున్నాయి. చెరువు చుట్టూ దాదాపు కిలోమీటరున్నర పాత్ వే అందుబాటులోకి వచ్చింది. దాదాపు 600ల మంది వరకూ వచ్చి వాకింగ్ చేస్తున్నారు. ఆదివారం అయితే ఇది పెద్ద పిక్నిక్ స్పాట్‌లా మారింది. ఆరోగ్య పరంగా మంచి సౌకర్యాలు కల్పిస్తున్నాం. చిన్నపాటి వేడుకలకు కూడా ఇక్కడ కమ్యూనిటీ హాళ్లు ఏర్పాటుచేస్తున్నాం. మల్టీ పర్పస్‌గా దీనిని తయారు చేస్తున్నామని కమిషనర్ చెప్పారు.

లి గ్రీన్ అండ్ సేఫ్ సిటీగా మార్చుతాం: శ్రీ ఏవీ రంగనాథ్‌గారు, హైడ్రా కమిషనర్

కూకట్‌పల్లి నల్ల చెరవును అభివృద్ధి చేయాలనుకున్నప్పుడు చాలా సవాళ్లను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ పరిసరాల్లో నివాసం ఉన్న ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంటే హైడ్రాకు ఆపాదించారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో వేసిన 16 షెడ్డులను సెప్టెంబరు 22న తొలగించినప్పుడు కొంత కష్టం.. నిష్టూరం అనుభవించాల్సి వచ్చింది. ఎన్నో సమావేశాలు.. మరెన్నో సమాలోచనలు.. అలా హైడ్రా పని చేసుకుంటూ పోయింది. ఇప్పుడు ఫలితాలు మొదలయ్యాయి. మొదటి విడతగా చేపట్టిన ఆరు చెరువుల్లో అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట.. కూకట్ పల్లి నల్లచెరువు దాదాపు సిద్ధమవ్వగా.. మరి కొన్ని రోజుల్లో మిగతా 4 చెరువులు (బమృక్ను ద్దౌలా చెరువు, ఉప్పల్ నల్లచెరువు, తమ్మిడికుంట, సున్నం చెరువు) కూడా సిద్ధమౌతాయి. తర్వాత మరో 13 చెరువుల అభివృద్ధిని చేపడతాం. వర్షాకాలం వరద నివారణకు.. ఎండా కాలం నీటి కష్టాలకు చెక్ పెట్టడానికి చెరువులు ఎంతో దోహదపడతాయి. మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారు చూపిన మార్గంలోనే మనం ప్రయాణిస్తున్నాం. వందేళ్ల క్రితం వరదల నివారణకు రెండు అతి పెద్ద జలాశయాల (ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్)ను నిర్మించి దిశానిర్దేశం చేశారు. ఆ మార్గంలోనే ప్రయాణిస్తున్నాం. ఫ్లడ్ ఫ్రీ సిటీగా దేశంలో ఆదర్శంగా మన నగరం మారనుంది.



# మాదాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్..

**హైదరాబాద్, ఆగష్టు 21(భారత శక్తి):** హైదరాబాద్, మాదాపూర్‌లో ప్రభుత్వ భూములపై కన్నేసిన కబ్జాదారులకు హైడ్రా గట్టి షాక్ ఇచ్చింది. భారీ ఆపరేషన్ చేపట్టి, సుమారు రూ.400 కోట్ల విలువైన అత్యంత ఖరీదైన ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంది. శేరిలింగంపల్లి మండలం పరిధిలోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో ఈ కూల్చివేతలు జరిగాయి. మొత్తం 16,000 చదరపు గజాల విస్తీర్ణంలోని అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు జేసీబీల సహాయంతో నేలమట్టం చేశారు. ఈ స్థలంలో కబ్జాకు గురైన 8,500 చదరపు గజాల విస్తీర్ణంలోని రెండు పార్కులు, 5,000 చదరపు గజాల రోడ్లతో పాటు, 300 గజాల ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన హోటల్ షెడ్లను కూడా తొలగించారు. 'ప్రజావాణి' కార్యక్రమానికి వచ్చిన ఒక ఫిర్యాదు ఈ భారీ ఆపరేషన్‌కు కారణమైంది. జూబ్లీ ఎన్‌క్లేవ్ లేఅవుట్‌లోని పార్కును జైహింద్ రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారంటూ స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, ఆక్రమణలు నిజమేనని నిర్ధారించుకున్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు గురువారం ఈ కూల్చివేతలను చేపట్టారు. భూమిని స్వాధీనం చేసుకున్న అనంతరం, పార్కుల చుట్టూ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ స్థలం అని తెలిపే బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ కబ్జాలకు పాల్పడిన వారిపై పోలీస్ కేసులు కూడా నమోదు చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ లేఅవుట్‌కు 1995లో అనుమతులు రాగా, 2006లో ప్రభుత్వం దీనిని రెగ్యులరైజ్ చేసింది.

## కాళేశ్వరం కుంభకోణంలో కేసీఆరే ప్రధాన సూత్రధారి: కొండా సురేఖ

**హైదరాబాద్, ఆగష్టు 21(భారత శక్తి):** బీఆర్ఎస్, బీజేపీలపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు విష ప్రచారం చేస్తున్నాయని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు ఉన్నాయంటూ విపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని ఆమె తోసిపుచ్చారు. ఏ పార్టీలోనైనా వర్గపోరు సహజమేనని, సమయం వచ్చినప్పుడు అవి బయటపడతాయని, వాటిని అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. ప్రధాని మోదీకి మొదటి నుంచి తెలంగాణపై వివక్ష ఉందని, అందుకే రాష్ట్రానికి యూరియా కేటాయింపుల్లో అన్యాయం చేస్తున్నారని సురేఖ ఆరోపించారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది బీజేపీ ఎంపీలు కేంద్రాన్ని నిలదీయలేకపోతున్నారని విమర్శించారు. వారికి మోదీ భజనపై ఉన్న శ్రద్ధ రైతుల సమస్యలపై లేదని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన నివేదికతో గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి బట్టబయలైందని మంత్రి సురేఖ అన్నారు. ఈ కుంభకోణానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆరే ప్రధాన సూత్రధారి అని నివేదిక స్పష్టం చేసిందని ఆరోపించారు. నిజాలు బయటపడటంతో బీఆర్ఎస్ నేతలు కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పిలుపునిచ్చిన ఓటు చోరీ ఉద్యమానికి దేశవ్యాప్తంగా విశేష స్పందన వస్తోందని, దొంగ ఓట్లతోనే బీజేపీ అనేక రాష్ట్రాల్లో గెలుస్తోందని ఆమె ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని కొండా సురేఖ తెలిపారు. నాలాల ఆక్రమణలే నగరం ముంపునకు గురవడానికి ప్రధాన కారణమని గుర్తించామని, వాటిని తొలగించేందుకు డీపీఆర్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. త్వరలోనే వరంగల్‌ను వరదలు లేని నగరంగా తీర్చిదిద్దుతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికే అండగా నిలుస్తారని ఆమె స్పష్టం చేశారు.

## పాక్‌లో జైషే కొత్త ఎత్తుగడ... డిజిటల్ హవాలాతో ఉగ్ర నిధులు!

**ఢిల్లీ, ఆగష్టు 21(భారత శక్తి):** ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతున్నామని ప్రపంచానికి చెబుతున్న పాకిస్థాన్, తెరవెనుక ఉగ్రసంస్థలకు అండగా నిలుస్తున్న తీరు మరోసారి బయటపడింది. అంతర్జాతీయ ఆర్థిక కార్యదళం (ఎఫ్ఏటీఎఫ్) ఆంక్షల నుంచి తప్పించుకునేందుకు, జైషే మహమ్మద్ (జైషే) ఉగ్రవాద సంస్థ 'డిజిటల్ హవాలా' అనే కొత్త మార్గాన్ని ఎంచుకున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. టెక్నాలజీని వాడుకుంటూ ఆన్‌లైన్ వేదికగా ఉగ్ర కార్యకలాపాలకు నిధులను సమీకరిస్తున్నట్లు వెల్లడైంది. పాకిస్థాన్‌లో సులభంగా అందుబాటులో ఉండే ఈజీపైసా, సదాపే వంటి డిజిటల్ వాలెట్లను ఈ ఉగ్ర ముఠా తమ కార్యకలాపాలకు అస్త్రంగా మార్చుకుంది. జైషే అధినేత మసూద్ అజార్ కుమారుడు అబ్దుల్లా, ఖైబర్ ప్రావిన్స్ కమాండర్ సయ్యద్ సఫ్దార్ పేర్ల మీద ఉన్న ఖాతాలతో పాటు దాదాపు 250 ఇతర వాలెట్లను ఈ డిజిటల్ హవాలా కోసం చురుగ్గా వినియోగిస్తున్నట్లు తెలిసింది. ఈ వాలెట్లకు వస్తున్న నిధుల మూలాలను కప్పిపుచ్చేందుకు, డబ్బును తరచూ వేర్వేరు ఖాతాలకు బదిలీ చేస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఒకవైపు ఉగ్రవాద నిర్మూలనకు కట్టుబడి ఉన్నామని పాక్ ప్రభుత్వం చెబుతున్నా, గతంలో భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'లో ధ్వంసమైన జైషే శిక్షణా కేంద్రాల పునర్నిర్మాణానికి నిధులు సమకూరుస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా, కొత్తగా 313 శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసే లక్ష్యంతో, ఆన్‌లైన్ ద్వారా చందాలు సేకరించి ఏకంగా 391 కోట్ల పాకిస్థానీ రూపాయలను సమీకరించాలని జైషే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నిధులను ఆయుధాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, విలాసవంతమైన కార్ల కొనుగోలుతో పాటు మసూద్ అజార్ కుటుంబ నిర్వహణకు వాడుతున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఈ డిజిటల్ హవాలా నెట్‌వర్క్‌కు ప్రధానంగా గల్ఫ్ దేశాల నుంచి నిధులు వెల్లువెత్తుతున్నాయని, జైషే సేకరిస్తున్న మొత్తం నిధుల్లో 80 శాతం ఈ మార్గంలోనే వస్తున్నాయని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఎఫ్ఏటీఎఫ్ నిబంధనలు పాటిస్తున్నామని పాక్ చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఉగ్రవాద సంస్థలు టెక్నాలజీని వాడుకుని తమ కార్యకలాపాలను యథేచ్ఛగా కొనసాగిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది.

## విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి నామినేషన్..

**ఢిల్లీ, ఆగష్టు 21(భారత శక్తి):** దేశ ఉపరాష్ట్రపతి పదవికి జరుగుతున్న ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది. తెలంగాణకు చెందిన ప్రముఖ న్యాయకోవిదుడు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విపక్ష ఇండియా కూటమి తరపున బరిలో నిలిచారు. ఈరోజు ఆయన తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీతో పాటు కూటమికి చెందిన 20 మంది ఎంపీలు ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ సంతకాలు చేయడం విశేషం. జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందిన ఆయన, న్యాయవ్యవస్థలో అంచెలంచెలుగా ఎదిగారు. 2005 నుంచి 2007 వరకు గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొంది, 2007 నుంచి 2011 వరకు సుమారు నాలుగున్నరేళ్ల పాటు సేవలందించారు. అత్యున్నత న్యాయస్థానం నుంచి పదవీ విరమణ చేశాక, గోవా రాష్ట్రానికి లోకాయుక్తగా కూడా ఆయన పనిచేశారు. జగదీప్ ధన్ఖడ్ ఇటీవల ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. అధికార ఎన్డీఏ కూటమి తమ అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ ను నిలిపిన సంగతి విదితమే.

## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు జెడ్ కేటగిరీ భద్రత

**ఢిల్లీ, ఆగష్టు 21(భారత శక్తి):** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై జరిగిన దాడి ఘటనను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ ఘటనపై స్పందిస్తూ.. రేఖా గుప్తాకు జెడ్ కేటగిరీ భద్రత కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ రోజు ఉదయం సీఆర్పీఎఫ్ బలగాలు సీఎం నివాసానికి చేరుకున్నాయి. సీఎం భద్రత బాధ్యతలను ఢిల్లీ పోలీసుల నుంచి స్వీకరించాయి. సీఎం వ్యక్తిగత భద్రతతో పాటు సీఎం నివాసానికి, క్యాంపు కార్యాలయానికి 24 గంటలూ భద్రత కల్పించేందుకు అధికారులు అదనపు బలగాలను మోహరించారు. జెడ్ కేటగిరీ భద్రతలో 20 మందికి పైగా సిబ్బంది, స్పెషల్ గార్డులు, డ్రైవర్లు, ఎస్కార్ట్ వాహనాలను ముఖ్యమంత్రి రేఖా గుప్తాకు సమకూర్చారు. కాగా, బుధవారం ఉదయం ఢిల్లీ సీఎం రేఖా గుప్తా 'జన్ సున్ వాయి' కార్యక్రమం నిర్వహిస్తుండగా ఆమెపై దాడి జరిగిన విషయం తెలిసిందే. తన సమస్యలు చెప్పుకోవడానికి వచ్చినట్లు నటించిన ఓ వ్యక్తి ఆమె చెంపపై కొట్టాడు. వెంటనే స్పందించిన సీఎం సెక్యూరిటీ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. సీఎంను ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు.

## భారత్‌లో మరింత విస్తరించండి: రష్యా కంపెనీలకు జైశంకర్ ఆహ్వానం

**ఢిల్లీ, ఆగష్టు 21(భారత శక్తి):** అంతర్జాతీయంగా మారుతున్న సమీకరణాలు, భౌగోళిక రాజకీయ సవాళ్ల నడుమ భారత్, రష్యాలు కలిసికట్టుగా కొత్త మార్గాలను అన్వేషించాలని భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ పిలుపునిచ్చారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేయాలని అమెరికా నుంచి తీవ్ర ఒత్తిడి ఎదురవుతున్న తరుణంలో, ఆయన మాస్కోలో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటనలో భాగంగా రష్యా కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని ఆయన ప్రత్యేకంగా ఆహ్వానించారు. మాస్కోలో రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో జై శంకర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య వాణిజ్యం, ఆర్థికం, సాంకేతికత, సాంస్కృతిక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న క్లిష్ట పరిస్థితులను అధిగమించేందుకు ఇరు దేశాలు సృజనాత్మకంగా ఆలోచించి, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని జై శంకర్ గుర్తుచేశారు. 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాల ద్వారా విదేశీ పెట్టుబడులకు, వాణిజ్యానికి తమ ప్రభుత్వం కొత్త ద్వారాలు తెరిచిందని వివరించారు. ఈ అవకాశాలను అందిపుచ్చుకుని, రష్యా కంపెనీలు భారత్‌లో తమ వ్యాపార కార్యకలాపాలను విస్తరించుకోవాలని సూచించారు. ఈ ఏడాది చివరిలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు రానున్న నేపథ్యంలో, అందుకు సంబంధించిన సన్నాహక చర్యలలో భాగంగానే జైశంకర్ పర్యటన కొనసాగుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. పశ్చిమ దేశాల ఆంక్షలను ఎదుర్కొంటున్న రష్యాతో కలిసి పనిచేయడానికి భారత్ సిద్ధంగా ఉందనే బలమైన సంకేతాన్ని ఈ పర్యటన ఇస్తోంది. ట్రంప్ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ భారత్, రష్యాలు ఇరు దేశాల మధ్య బంధాలను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తుండటం గమనార్హం. ఆయిల్ అమ్మకాలపై భారత్ కు తాజాగా 5 శాతం డిస్కౌంట్ ను రష్యా ప్రకటించిన సంగతి తెలిసిందే.

## నాగార్జునసాగర్ జలాశయానికి భారీగా వరద ప్రవాహం..

**శ్రీశైలం, ఆగష్టు 21(భారత శక్తి):** నాగార్జున సాగర్ జలాశయానికి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో 26 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 3,92,997 క్యూసెక్కులు కాగా.. ఔట్‌ఫ్లో 4,73,053 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 583 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 291.66 టీఎంసీలుగా నమోదైంది.

*** శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద**

శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం మరింత పెరుగుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి వరద వచ్చి చేరుతోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 4,98,022 క్యూసెక్కులు వస్తోంది. జలాశయం నుంచి 5,13,540 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 29,595 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. 10 స్పిల్‌వే గేట్లను 18 అడుగులు ఎత్తి.. 4,18,630 క్యూసెక్కులు నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881.60 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 197.01 టీఎంసీలుగా నమోదైంది.

## సాయి చైతన్య మోడల్ స్కూల్ విద్యార్థులను సన్మానించిన సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, ఆగష్టు 21(భారత శక్తి): రెండవ తెలంగాణ రాష్ట్ర పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025 విజయవంతంగా ముగిసింది. తెలంగాణ రాష్ట్ర పారా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2వ రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025 ఆగస్ట్ 6వ తేదీన గచ్చిబౌలి అథ్లెటిక్స్ స్టేడియంలో ఘనంగా ముగిసింది. జూనియర్, సబ్‌జూనియర్ విభాగాల్లో రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన 200 మందికి పైగా అథ్లెట్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు.రంగారెడ్డి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన దివ్య,శిరీష, ధనావత్ యశ్వంత్ పతకాలను సాధించారు. దివ్య టీ 47 క్యాటగిరి 100 మీటర్ పరుగు, 200 మీటర్ పరుగులో స్వర్ణ పతకం సాధించింది. శిరీష ఎఫ్ 40 క్యాటగిరిలో షార్ట్ పుట్, జావలిన్ విభాగంలో స్వర్ణ పతకం నెగ్గింది. ధనావత్ యశ్వంత్ 400 మీటర్ లాంగ్ జంప్ విభాగంలో స్వర్ణ పతకంతో మెరిశాడు.వీరందరిని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. వీరు ముగ్గురు హయత్ నగర్ సాయి చైతన్య మోడల్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్నారు. వీరికి సాయి చైతన్య స్కూల్ ఉచిత విద్య అందిస్తుంది.అకాడమీ ఆఫ్ స్పోర్ట్స్ లో శిక్షణ పొందుతున్న వీరు ఈనెల 29 నుండి 31 తేదీ వరకు మధ్యప్రదేశ్ లో నిర్వహిస్తున్న పారా నేషనల్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ 2025 అర్హత సాధించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో మన రాష్ట్రం,దేశం గర్వించదగ్గ మంచి, మంచి పతకాలు సాధించాలని అన్నారు.నా మద్దతు ఎప్పుడు మీకు ఉంటుందని తెలిపారు.కోచ్ వినోద్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బానోత్ దేవరం నాయక్, పల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ ఆఫీస్ ముందు గ్రీన్ పార్క్ కాలనీవాసుల నిరసన



ఎల్బీనగర్,ఆగష్టు 21 (భారత శక్తి): ఇండ్ల ముందు మురుగునీరు చేరి కాలు బయటపెట్టలేని పరిస్థితులు అధికారులు కల్పించారని, అధికారుల నిర్లక్ష్యం కారణంగా పలు సమస్యలతో సతమతం అవుతున్నామని గ్రీన్ పార్క్ కాలనీవాసులు వాపోయారు. కాలనీవాసులు పలువురు బుధవారం ఎల్బీనగర్ జోనల్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. 40 ఏళ్లుగా స్థానికంగా కనీస వసతులు లేవని, ఎస్ఎన్ డిపి ద్వారా చేపట్టిన నాలా పనుల నిర్మాణంతో కొత్త సమస్యలు తలెత్తయని ఔట్లెట్ సరిగ్గా లేకపోవడంతో వరదతో కాలనీ మొత్తం ముంపునకు గురవుతున్నామని ఆవేదన చెందారు.అనంతరం జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ కలిసి వినతిపత్రం అందించారు. వారి ఆవేదనను విన్న జోనల్ కమిషన్ హేమంత్ పాటిల్ వచ్చే మంగళవారం గ్రీన్ పార్క్ కాలనీ సందర్శించి భవిష్యత్తులో ముంపు ప్రమాదం లేకుండా సమస్యలను పరిష్కరిస్తారని మాట ఇచ్చారు. ఈ ఆందోళన కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, భాస్కర్ గుప్తా ప్రభాకర్, లక్ష్మి, అనసూయ పాల్గొన్నారు.

## అనుమతి లేని డీజే సీజ్..
# ఇద్దరు ఆపరేటర్లపై కేసు నమోదు




**ఎల్బీనగర్, ఆగష్టు 21(భారత శక్తి):** అనుమతి లేకుండా డీజే ఆపరేట్ చేస్తున్న ఇద్దరు ఆపరేటర్లపై కేసు నమోదు చేసి డిజే వాహనాన్ని సీజ్ చేసిన సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సిఐ కే.సైదులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపేట మోహన్ నగర్ ప్రజయ్ నివాస్ 1 లో వినాయకుడి ఆగమనం సందర్భంగా బుధవారం రాత్రి ఎటువంటి అనుమతులు లేకుండా డిజే ఏర్పాటు కారణాంగా డిజే ఆపరేటర్లు, ఓనర్లపై కేసు నమోదు చేసి డిజేతో పాటు డిజే కలిగిన వాహనాన్ని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఎట్టి సమయంలోను డీజేలకు అనుమతి లేదన్నారు. ఎవరైనా డీజేలు ఏర్పాటు చేస్తే డీజే ఆపరేటర్స్, ఓనర్లపై కేసులు నమోదు చేసి డీజేతో పాటు వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సౌండ్ కోసం నార్మల్ స్పీకర్లను ఉపయోగించాలని సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని సూచించారు. మండపాల దగ్గర ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్సిమ్ గిషర్ ఏర్పాటు చేయాలని ఎమర్జెన్సీ పరిస్తితుల కోసం హెల్ప్‌లైన్ నంబర్లు కనిపించేలా ఉంచుకోవాలన్నారు. ఈక్రింద ఇవ్వబడిన లింకులో గణేష్ మండపాల నిర్వాహకుల వివరాలు నమోదు చేసి తమకు సహకరించాలని సీఐ సైదులు కోరారు.

## వారాహి ఎంటర్ ప్రైజెస్ లిటిల్ స్టూడియో ప్రారంభించిన
## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్, ఆగష్టు 21(భారత శక్తి):** లింగోజిగూడ డివిజన్ పరిధిలోని మైత్రినగర్ కాలనీ నందు డివిజన్ భారాస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ ఠాగూర్, సుధీర్ ఠాగూర్ నూతనంగా నెలకొల్పిన వారాహి ఎంటర్ ప్రైజెస్ లిటిల్ స్టూడియో ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, వారాహి స్టూడియో నందు చిన్నారుల ఫోటో షూట్ కోసం వివిధ రకాల సినిమా సెట్టింగులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఫోటో షూట్ కోసం వచ్చే వినియోగదారులకు నామమాత్రపు రుసుముతో సేవలందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారాస పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు,పలు విభాగాల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ డిపార్ట్మెంట్ లో వసూళ్ల దందా..!

- రోజురోజుకు పెరుగుతున్న క్లాస్-4
- కాంట్రాక్టర్ కావాలంటే అనుభవం అవసరం లేదు.!
- అంతా పెద్ద సార్ చూసుకుంటారంటా.!
- వర్కుల్లో పర్సంటేజ్ నీకెంతా.. నాకెంతా.?
- కొనసాగుతున్న మామూళ్ల పర్వం
- బహుమతులతో ప్రసన్నం చేసుకుంటున్న వైనం
- నాకేమి కాదంటున్నా కాంట్రాక్టర్
- తిష్టేసి రాజ్యమేలుతున్న వడ్డాణం




**మణుగూరు, ఆగస్టు 21 (భారతశక్తి):** మణుగూరు సింగరేణి ఏరియా జియం కార్యాలయంలో గల సివిల్ డిపార్ట్మెంట్ లో ఓ కాంట్రాక్టర్ అవినీతి అక్రమాలతో రాజ్యమేలుతున్నాడు. కొత్తగా వచ్చిన అధికారులు కూడా అతని మోచేతి నీళ్ల త్రాగాల్సిందేనని పలువురు కాంట్రాక్టర్లు చర్చించుకుంటున్నారు. రోజురోజుకు క్లాస్ 4 కాంట్రాక్టర్లు సింగరేణిలో పెరుగుతున్నారు. క్లాస్ 4 కాంట్రాక్టర్ల చేత దొంగ టెండర్లు వేయించి వారు దక్కించుకున్న వర్కులను ఆయన వశంచేసుకుంటాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇతగాడిపై పత్రికలో కథనం వస్తే అంతా పెద్ద సార్ కదుకుంటారులే అని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అంటే పెద్ద సార్ ఈయన చెప్పుచేతల్లో ఉన్నాడంటే వారి మధ్య సాన్నిహిత్యం 'మామూళ్ల'గా లేదని చెప్పవచ్చునని తోటి కాంట్రాక్టర్లు చర్చించుకోవడం గమనార్హం.



**కాంట్రాక్టర్ కావాలా.. అర్హతతో పని లేదు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు సింగరేణి ఏరియాలో క్లాస్4 కాంట్రాక్టర్లు రోజురోజుకు పెరిగి పోతున్నారు. వాళ్ళకి ఎటువంటి అనుభవం లేకున్నా ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ ఉండి సివిల్ డిపార్ట్మెంట్ లోని తిష్టవేసి ఉన్న క్లాస్1 సివిల్ కాంట్రాక్టర్ ను కలిస్తే నీకు 'మామూళ్ళ'గానే పని ఐపోతుందని బహిరంగంగా తోటి కాంట్రాక్టర్లు గుసాగుసలాడుతున్నారు. వడ్డించే వాడు మనవాడైతే అన్న చందంగా సంబంధించిన అధికారులు ఆయన చెప్పు చేతల్లో ఉన్నపుడు కావాల్సిన కాడా సంతకాలతో ఫైల్ మన ముందు ఉంటుందని చెప్పకనే చెప్పవచ్చుని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. క్లాస్ 4 కాంట్రాక్టర్లు కావాలంటే క్లాస్1 కాంట్రాక్టర్ల దగ్గర సూపర్వైజర్ వర్క్ చేసిన అనుభవం ఉండాలని సింగరేణి కాలరీస్ నిబంధనలు చెపుతున్నాయి.కానీ ఎటువంటి అనుభవం లేకున్నా పైసలు ఉంటే ఫైల్ కు చక్రాలు కట్టుకొని పరుగెత్తుకుంటూ కాళ్ళ దగ్గర లైసెన్స్ ఉంటుందనది ఓ సివిల్ కాంట్రాక్టర్ పరిచయస్తులను తెలుపుతున్న సిద్ధాంతం.

**క్లాస్-4తో మైనస్ టెండర్లు**

సింగరేణిలో ఓపెన్, సామాజిక కోణంలో టెండర్లు కొనసాగుతాయి. ఓపెన్ బిడింగ్ కు వచ్చే సరికి పోటీ తత్వం ఉడడంతో వర్కులకు బిడింగ్ అందరూ వేసుకోవచ్చు. అదే సామాజిక కోణంలో అయితే ఎస్సి, ఎస్టీ వర్గాలకు చెందిన వారు మాత్రమే బిడింగ్ లో పాల్గొంటారు. ఓపెన్ బిడింగ్ కు సభ్యత్వం తీసుకున్న వారు మాత్రమే యూనియన్ గా ఏర్పడి అందులోంచి ఒక్కరూ మాత్రమే బిడింగ్ లో పాల్గొని వర్క్ దక్కించుకుంటారు. తిష్టవేసిన కాంట్రాక్టర్ మాత్రం కుంతంత్రాలతో వర్కులు దక్కించుకోవలని పాచికలు వేసి సామాజిక వర్గాల మధ్య చీలికలు తీసుకువచ్చి మిన్నకుండి పోతాడు. చివరికి రెండు కోతులు రొట్టె కోసం కొట్టుకున్న చందంగా ఆయన మైనస్ బిడింగ్ లతో వర్కులు దక్కించుకుంటున్నారని తోటి కాంట్రాక్టర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**విజిలెన్స్ దృష్టి సారించాలి.**

మణుగూరు సింగరేణి జియం కార్యాలయంలోని సివిల్ డిపార్ట్మెంట్ పై విజిలెన్స్ అధికారులు దృష్టి సారిస్తే అందులో జరిగే అక్రమ క్లాస్ 4 కాంట్రాక్టర్ల బాగోతం బట్టబయలు అవుతాయని కార్మిక సంఘాల నాయకులు ముక్తకంఠంతో కోరుతున్నారు. అక్రమంగా క్లాస్ 4 కాంట్రాక్టర్లగా లైసెన్సులు పొందే వారిని కట్టడి చేసి భ్రష్టు పట్టిన సివిల్ డిపార్ట్మెంట్ కి దుమ్ముదులి వదిలించాలని తోటి కాంట్రాక్టర్లు వేడుకొంటున్నారు.

# హెచ్.ఎమ్.డి.ఎ.తో అభివృద్ధి శూన్యం..

- అనుమతుల రూపంలో వసూళ్ల కేంద్రం ఏర్పాటు..
- అత్యంత దారుణంగా గ్రీన్ బెల్ట్ ల దోపిడీ..
- పారదర్శకత కరువైన టెండర్ల ప్రక్రియ..
- గాలికొదిలేసిన ప్రజల సమస్యలు..
- లంచాల మత్తులో జోగుతున్న అధికారగణం..
- డబ్బులు పడేస్తే విచ్చల విడిగా అనుమతులు..
- ప్రభుత్వ భూములపైనా కొరవడిన నియంత్రణ..
- ఏకంగా హెచ్.ఎం.డీ.ఏ. కమిషనర్ పైనే అవినీతి ఆరోపణలు.. !
- అంతర్జాతీయ ప్రమాణాల మాట పక్కనబెడుతున్నారు..
- నగర చుట్టుపక్కల భూములు అన్యాక్రాంతం చేస్తున్నారు..
- బిల్డర్లతో చేతులు కలిపి అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్నారు..
- హెచ్.ఎం.డీ.ఏ. ను గాడిలో పెట్టడానికి సమరశంఖం పూరిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరెప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "






**హైదరాబాద్, ఆగష్టు 21 (భారతశక్తి):** అనుమతుల ప్రక్రియను వసూళ్ల కేంద్రంగా మార్చుకున్న హెచ్.ఎం.డీ.ఏ. చరిత్ర మసకబారిపోతోంది.. హెచ్.ఎం.డీ.ఏ. పరిధిలో చిన్నలే అవుట్ అనుమతి నుంచి భారీ స్థాయి ఆకాశహర్మ్యాలైన పెద్ద పెద్ద భవనాల వరకు అనుమతులు పొందడం అంత సులభం కాదు. ప్రతి ఫైల్ కూడా ముందుకు కదలాలంటే, లంచాల పర్వం తప్పనిసరి అవుతుందని రియల్ ఎస్టేట్ వ్యాపారులు, సాధారణ పౌరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. అనుమతుల కోసం వచ్చే దరఖాస్తులు నెలలు, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంటే, కొంత "వసూళ్లు" జరిగాక మాత్రం వెంటనే ఆమోదం పొందుతున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

*** విపరీతంగా పెరిగిపోయిన గ్రీన్ బెల్ట్‌ల దోపిడి :**

నగరానికి ఊపిరితిత్తుల్లా ఉండే గ్రీన్ బెల్ట్ ప్రాంతాలు కూడా అక్రమ నిర్మాణాలకు బలవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా భవనాలు, వాణిజ్య సముదాయాలు నిర్మించేందుకు అనుమతులు ఇవ్వడంలో కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రకృతి పరిరక్షణ అనే పేరే మిగిలిపోయి, ప్రాక్టికల్‌గా అవినీతికి వేదికైపోతుందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**పారదర్శకత కరువైన టెండర్ల ప్రక్రియ :**

రాజధాని ప్రాంతంలో జరుగుతున్న రోడ్లు, ఫ్లైఓవర్లు, అభివృద్ధి పనులు అన్నీ టెండర్ల ద్వారానే కేటాయించబడుతున్నాయి. అయితే ఈ టెండర్ల కేటాయింపులోనూ పారదర్శకత లేదని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. బినామీ కంపెనీలకు ప్రాధాన్యం ఇవ్వడం, అధిక ధరలతో పనులు కేటాయించడం, పనులు పూర్తి కాకముందే బిల్లులు చెల్లించడం వంటి ఆరోపణలు తరచూ వెల్లువెత్తుతున్నాయి..

*** ప్రజల సమస్యలు గాలికొదిలేసిన అధికారులు :**

హెచ్.ఎం.డీ.ఏ.లో సాధారణ పౌరుడి పని సజావుగా జరగడం చాలా కష్టం. చిన్న స్థలానికి లే అవుట్ అనుమతి తీసుకోవాలన్నా, రోడ్డు విస్తరణ పరిధిలో భూమికి పరిహారం పొందాలన్నా, ఎప్పటికప్పుడు లంచం చెల్లించాల్సిన ఆధారణ పరిస్థితులు నెలకొన్నాయని.. తిరి ప్రశ్నించే పరిస్థితి లేదని బాధితులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.. దీంతో ప్రజలు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

*** ఇక చివరగా చెప్పకోవలసింది :**

"హైదరాబాద్ అభివృద్ధి" అనే లక్ష్యంతో ఏర్పడిన హెచ్.ఎం.డీ.ఏ. ఇప్పుడు అభివృద్ధి కన్నా అవినీతి కేంద్రంగా మారిపోయిందనే వాస్తవం నగర ప్రజల ఆవేదనగా మారింది. పారదర్శకత, సమర్థత, నైతిక విలువలు లేకుండా పనిచేస్తే, ఈ సంస్థపై నమ్మకం కోల్పోవడం సహజమే. కాబట్టి హెచ్.ఎమ్.డి.ఎలో శుద్ధి అవసరం అనేది అత్యవసరం అనే అభిప్రాయం పౌర సమాజం నుండి వినిపిస్తోంది.

హెచ్.ఎమ్.డి.ఎ. అవినీతి పాలనకు ప్రతీక.. అనే భావం నుంచి ప్రజలు బైట పడాలంటే హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ అనే పేరు వినగానే ప్రజలకు "అభివృద్ధి" అనే ఆశ కలగాలి. కానీ నేటి పరిస్థితి పూర్తిగా విరుద్ధం. ఈ సంస్థలో అవినీతి ఇంతలా పాతుకుపోయింది.. పర్యావరనాన్ని సైతం అమ్మకానికి పెట్టిన దారుణ పరిస్థితులు మారాలి..

నగరానికి ఊపిరితిత్తులైన గ్రీన్ బెల్ట్ ప్రాంతాలు కూడా కబ్జాదారుల చేతిలో బలి కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.. ఈ అధికారుల దురాశ వల్ల హైదరాబాద్ వాతావరణం వేడెక్కుతోంది. రాబోయే తరాలకు ఆక్సిజన్ బదులు కాంక్రీటే మిగలబోతోందనే నిజాన్ని గ్రహించాలి.. ఇక కోట్ల రూపాయల విలువ చేసే ప్రాజెక్టులు పారదర్శకంగా కేటాయించాల్సింది పోయి, బినామీ కంపెనీలకు బహుమతుల్లా ఇచ్చే పద్ధతి మానుకోవాలి.. పనుల నాణ్యతను పక్కన పెట్టి, కమీషన్లే ప్రధానంగా మారుతున్న ప్రక్రియలు మార్పు చెందాలి.. రోడ్ల నిర్మాణం జరగకముందే బిల్లులు క్లియర్ కావడం, ఫ్లైఓవర్లు నిర్మించకముందే ఖాతాలు ఖాళీ కావడం హెచ్.ఎం.డీ.ఏ. లో పరిపాటిగా మార్పియింది..

ప్రజలను బానిసలుగా కాకుండా పన్నులు కట్టే అతిథులుగా చూడాలి.. ఒక సాధారణ పౌరుడు హెచ్.ఎం.డీ.ఏ. ఆఫీసుకు వెళ్ళడం అంటే అవినీతి వలలో చిక్కుకోవడమే అన్న భయాందోళనల నుంచి బయటపడగాలి.. డబ్బు లేకపోతే పనిజరగదు.. అన్నది వాస్తవం.. ప్రజలు తమ కష్టార్జిత ధనాన్ని అధికారుల కడుపు నింపడానికి ఖర్చుపెట్టాల్సిన దుర్భర పరిస్థితి సిగ్గుచేటు. ఈ జాడ్యానికి చరమగీతం పాడటానికి " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " శతథా ప్రయత్నిస్తోంది.. మా ఈ ప్రయత్నానికి మీ వంతు సహకారం ఆశిస్తోంది..

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.